# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 145 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 02 - మే - 2025


## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో

# రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది

- సిద్దిపేట జిల్లా తీగుల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన హరీశ్‌రావు
- అందాల పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు చేశారంటూ ప్రభుత్వంపై విమర్శ
- తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన హరీశ్
- కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఆపేస్తారా అని ప్రశ్న
- సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ఒట్టేసి మాట తప్పారని ఆరోపణ




హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యక్రమాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన హరీశ్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శల వర్షం కురిపించారు.

**అందాల పోటీలతో రాష్ట్రానికి చెడ్డపేరు**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన

## తెలంగాణ రాష్ట్ర

# ఆవిర్భావ దినోత్సవం..

- సీఎం రేవంత్ రెడ్డి పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఎగరేయనున్నారు.
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర అవతరణ వేడుకలు
- జపాన్ లోని కితక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ అతిథిగా రానున్నారు.
- పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్‌కు సిద్ధం 09:45 గంటలకు పరేడ్ కమాండర్ పరేడ్ బాధ్యతలు




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రేపు పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఎగరేయనున్నారు. ఈసారి రాష్ట్ర అవతరణ వేడుకలకు జపాన్ లోని కితక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ అతిథిగా రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర అవతరణ వేడుకలు జరపనున్నారు. ఈ వేడుకల కోసం ప్రభుత్వం జిల్లాకు ఇంచార్జీలను నియమించింది. జిల్లాల్లో ఇంచార్జీలు జెండా ఎగరవేస్తారు. పరేడ్ గ్రౌండ్ మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ ఇదే 09:40 గంటలకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్‌కు సిద్ధం 09:45 గంటలకు పరేడ్ కమాండర్ పరేడ్ బాధ్యతలు స్వీకరిస్తారు 09:50 గంటలకు డీజీపీ డాక్టర్ జితేందర్ చేరుకుంటారు 09:52 గంటలకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు చేరుకుంటారు. 09:55 గంటలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

## దోచుకున్న ఆస్తుల కోసమే

# బీఆర్ఎస్‌లో గొడవలు




- అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోడీ లక్ష్యం.
- రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి.
- బీజేపీ తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని ఏ పార్టీ కాపాడలేదు.

# దేశంలో 3,758కి చేరిన కొవిడ్ యాక్టివ్ కేసులు..

- దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది.
- రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 3758 యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు




ఢిల్లీ: దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 1న ఉదయం 8గంటల వరకు దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది. వీటిలో అత్యధికంగా కేరళలోనే 1400 కేసులు ఉండగా.. మహారాష్ట్రలో 485, ఢిల్లీ 436, గుజరాత్ 320, పశ్చిమ బెంగాల్ 287, కర్ణాటక 238, ఆంధ్రప్రదేశ్23, తెలంగాణ 3 చొప్పున.. ఇలా పలు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 3758 యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే, ఈ ఏడాది కొవిడ్ సంబంధిత మరణాలు 28కి చేరాయి.

# ఆ పార్టీ సైకోలకు బుద్ధి మాత్రం రాలేదని




అమరావతి: కడప వేదికగా జరిగిన మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని

కడప వేదికగా మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ, ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

ఏపీ విద్యా శాఖ మంత్రిగా లోకేశ్ చేపట్టిన సంస్కరణలు చూసి ఓర్వలేని స్థితికి ఆ పార్టీ దిగజారిందని మండిపడ్డారు.

వైసీసీ మాత్రం క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరిస్తోందని మండిపడ్డారు.

# ముస్లిం ఓట్ల కోసమే

# ఆపరేషన్ సిందూర్?పై విమర్శలు’

- 2026లో వచ్చే ఎన్నికల్లో ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలని
- మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ముఖ్యమంత్రి మమత బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం
- రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు.
- మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు.”

## మమతపై అమిత్? షా ఫైర్?




ఢిల్లీ: బంగాల్? ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బుజ్జగింపు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. ఆపరేషన్? సిందూర్?ను విమర్శించేది కూడా బంగాల్?లోని ముస్లీం ఓట్? బ్యాంక్? కోసమేన్నారు. కోల్?కతాలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు.

## ఊహించని దాడి..

# ఏకంగా 40 యుద్ధ విమానాలు ధ్వంసం!




రష్యా మీద ఊహించని రేంజ్‌లో దాడులకు తెగబడింది ఉక్రెయిన్. ఆ దేశంలోని వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పెద్ద ఎత్తున డ్రోన్లతో అటాక్ చేసింది. తూర్పు సైబీరియా బోర్డర్‌లోని సైనిక స్థావరాలను టార్గెట్‌గా చేసుకున్న ఉక్రెయిన్.. సుదీర్ఘ దూరం ప్రయాణించగలిగే సామర్థ్యం ఉన్న డ్రోన్లను ప్రయోగించింది. రష్యాపై ఉక్రెయిన్ ఈ స్థాయిలో దాడులకు తెగబడటం ఇదే తొలిసారి. ఉక్రెయిన్ అటాక్‌ను రష్యాలోని ఇర్కుట్స్ గవర్నర్ కూడా ధ్రువీకరించారు. తమ మిలటరీ యూనిట్ ధ్వంసమైందని ఆయన వెల్లడించారు. ఉక్రెయిన్‌కు చెందిన రిమోట్ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ వల్ల ఈ విధ్వంసం జరిగిందని తెలిపారు. ఒలెన్యా, బెలయాతో పాటు మరో 4 మిలటరీ ఎయిర్‌బేస్‌ల మీద అటాక్స్ జరిగాయని ఇర్కుట్స్ గవర్నర్ పేర్కొన్నారు.

**ఇదే మొదటిసారి..**

ఉక్రెయిన్ దాడిలో 40కి పైగా రష్యన్ యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయని కీవ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. టీయూ-95, టీయూ-22ఎం3 బాంబర్లతో పాటు ఏ-50

- రష్యాపై మెరుపు దాడులకు దిగింది ఉక్రెయిన్.
- ఆ దేశ వైమానిక స్థావరాలే లక్ష్యంగా పెద్ద ఎత్తున డ్రోన్లతో అటాక్ చేసింది.
- తూర్పు సైబీరియా బోర్డర్‌లోని సైనిక స్థావరాలను టార్గెట్‌గా చేసుకున్న ఉక్రెయిన్..
- రష్యాపై ఉక్రెయిన్ ఈ స్థాయిలో దాడులకు తెగబడటం ఇదే తొలిసారి.
- ఉక్రెయిన్ దాడిలో 40కి పైగా రష్యన్ యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయని

## పిల్లోడి నుంచి సైకిల్ లాక్కొని

# వైఎస్సార్సీపీ సైకో చేష్టలు’

## వారు మారరంటూ లోకేశ్ ఆగ్రహం!



అమరావతి : ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో వైఎస్సార్సీపీ కార్యకర్తల పైశాచికత్వంపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చి వాళ్లు చేసిన పిచ్చి చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట శుభకార్యానికి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. ఆ మార్గంలో వెళ్తున్న ఓ బాలుడి సైకిల్‌ను లాక్కుని దారుణంగా ప్రవర్తించారు. సైకిల్‌ను గాల్లో తిప్పి, నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం

- ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరంలో వైఎస్సార్సీపీ శ్రేణుల తీరుపై మంత్రి లోకేష్ ఆగ్రహం
- చిన్నపిల్లోడి నుంచి సైకిల్ లాక్కొని వికృత చేష్టలకు పాల్పడటంపై ధ్వజం
- ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం
- ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, మిగతా..2లో

## పిల్లోడి నుంచి సైకిల్ లాక్కొని వైఎస్సార్సీపీ సైకో చేష్టలు'

దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన షేర్ చేశారు. 'అబ్బే వాళ్లేమీ మారలేదు! మారరు కూడా! ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పని చేస్తూనే ఉంటారు' అని లోకేశ్? అన్నారు. అందుకే నాటికీ నేటికీ ఎప్పటికీ అదో సైకో పార్టీ, వాళ్లకి సైకో నాయకుడు అని అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను అని లోకేశ్ పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం..

చేరుకుంటారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సీఎంకు స్వాగతం పలుకుతారు. 10:00 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు . జాతీయ గీతం ఆలాపన - పోలీసు బ్యాండ్ 10:01 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన ఎదుట పోలీస్ల కవాతు వందన సమర్పణ 0:04 గంటలకు ముఖ్యమంత్రిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు డీజీపీ వందన సమర్పణ వేదిక వద్దకు తోడ్కొని వెళతారు. 10:05 గంటలకు పరేడ్ కమాండర్ ముఖ్యమంత్రికి నివేదన 10:17 గంటలకు ముఖ్యమంత్రి ఓపెన్ టాప్ జీపులో కవాతును పరిశీలిస్తారు. మరియు పరేడ్ కమాండర్ ముఖ్యమంత్రితో పాటు వెళతారు 10:17 నుంచి 10:40 గంటల వరకు కంటింజెంట్ల ద్వారా మార్చ్ పాస్ట్ 10:40గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు.. 11:00 గంటలకు తొమ్మిది మంది ప్రముఖ వ్యక్తులు/కుటుంబ సభ్యులకు నగదు పురస్కారం ప్రదానం. 11:15 గంటలకు పోలీసు సిబ్బందికి అవార్డుల ప్రదానం: 19మందికి శౌర్య పతకం- ఇద్దరికి విశిష్ట సేవా పతకం (2 11మందికి మెరిటోరియస్ సర్వీస్ పతకం -11 ఉత్తమ దళాలకు బహుమతులు ప్రదానం. 11:20 గంటలకు % రేవంత్ రెడ్డితో అవార్డు గ్రహీతల ఫోటో 11:30 గంటలకు ముఖ్యమంత్రి వేదిక నుంచి బయలుదేరివెళతారు..

## దోచుకున్న ఆస్తుల కోసమే బీఆర్ఎస్‌లో గొడవలు

తెలంగాణలో కుటుంబ డ్రామా నడుస్తోంది..అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అవినీతితో దోచుకున్న సొమ్ము కోసమే బీఆర్ఎస్‌లో గొడవలు జరుగుతున్నాయి. కుటుంబ డ్రామాలో మనం సూత్రధారులం, పాత్ర దారులం కావలిసిన అవసరం లేదు. తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి..అని కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నా.. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోడీ లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి..అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. కాంగ్రెస్ అధిష్టానానికి డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్తున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో బీజేపీ పార్టీ పని చేస్తోంది. బీజేపీ తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని ఏ పార్టీ కాపాడలేదు. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు, అవినీతిని ప్రజల ముందుకు తీసుకెళ్లాలి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది..అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఊహించని దాడి.. ఏకంగా

## 40 యుద్ధ విమానాలు ధ్వంసం!

అనంతరం ఇంత భారీ రేంజ్‌లో ఉక్రెయిన్ దాడులకు దిగడం ఇదే ఫస్ట్ టైమ్. ఈ అటాక్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, తాజా ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఉక్రెయిన్‌ను చర్చలకు ఆహ్వానించింది రష్యా. ఇరు దేశాల నేతలు టర్కీలోని ఇస్తాంబుల్‌లో సోమవారం సమావేశం కావాలని కోరింది. ఈ ప్రతిపాదనలకు ఉక్రెయిన్ ఓకే చెప్పింది. మంత్రి రుస్టెమ్ ఉమెరోవ్ బృందం ఈ చర్చలకు హాజరవుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు.

## తెలంగాణ.. ఆరు దశాబ్దాల ఆకాంక్ష!

1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం సాధించినప్పటికీ, తెలంగాణ, మరాఠా, కన్నడ ప్రాంతాలతో కూడిన హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొంతకాలం స్వతంత్ర రాజ్యంగా కొనసాగింది. ఈ ప్రాంత ప్రజలు నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా 1946లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగస్వాములై నిజాం సర్కారుపై తిరుగుబాటు బావుటా ఎగుర వేశారు. ఇది కాలక్రమేణా భూసంస్కరణలు, సామాజిక సమానత్వం కోసం ఒక శక్తివంతమైన ఉద్యమంగా మారింది. భారత ప్రభుత్వం జరిపిన "ఆపరేషన్ పోలో" ద్వారా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనమైంది.

పార్టీలు సభ జరపడంలో ఇప్పటికీ పాత పద్దతులేనా? సాంకేతికతను వినియోగించుకోలేరా?

### భాషా ప్రయుక్త రాష్ట్రంగా..

1955లో రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్ఆర్సీ) తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల కలయిక వల్ల కలిగే లాభ, నష్టాలతో కూడిన సిఫార్సులను కేంద్రానికి అందజేసింది. కానీ ఆనాడే తెలంగాణ ప్రజలు తమ సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ గుర్తింపును కోల్పోతామని భయపడి ఈ కలయికను వ్యతి రేకించారు. కానీ 1956 ఫిబ్రవరి 20న ఇరు రాష్ట్రాల నాయకులు తెలంగాణ ప్రాంతానికి రక్షణలు కల్పించే ఉద్దే శంతో "పెద్ద మనుషుల ఒప్పందం" చేసుకోవడం ద్వారా హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ జిల్లాలు, ఆంధ్ర రాష్ట్రంతో కలిసి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ 1956 నవంబర్ 1న అవ తరించింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఒప్పందం ప్రకారం బడ్జెట్‌లో తెలంగాణ ప్రాంతానికి ప్రాధాన్యత, నీటిపారుదల, ఉద్యోగ అవకాశాలలో సమానత్వం కల్పిస్తుందని హామీ ఇచ్చినప్పటికీ, అది ఇవ్వకపోవడంతో రాజకీయ, ఆర్థిక అసమానతలు మొదలయ్యాయి. తెలంగాణ ప్రజలు తమ ప్రాంతంలోని "నీళ్లు, నిధులు, నియామకాలు" ఆంధ్ర ప్రాంతం వారి ఆధీనంలోకి వెళ్లిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం డిమాండ్ ముందుకు తీసుకొచ్చారు.


విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలంటే.. కనీసం ఇంత బడ్జెట్ కేటాయించాల్సిందే!

### తొలి దశ తెలంగాణ ఉద్యమం..

1956 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమం అనేక దశల్లో పోరాట రూపం మార్చుకున్నది. కానీ పోరాటాన్ని విరమించలేదు.. తెలంగాణవాదం నివురుగప్పిన నిప్పులా ఉండేది. నీటిపారుదల ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ నియామకాలలో తెలంగాణకు తక్కువ ప్రాధాన్యత, బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం పరిపాటి అయ్యింది. 1969లో ప్రజల్లో పెల్లుబికిన అసంతృప్తి "జై తెలంగాణ" ఉద్యమంగా రూపాంతరం చెందింది. 1970 దశకంలో ఉద్యమం కాస్త తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష రగులుతూనే ఉండేది. ముల్కీ (స్థానిక) నిబంధనలు పాటించకుండా అక్రమంగా వేలాది మంది సీమాంధ్రులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడినట్టు జయభారత్ రెడ్డి కమిటీ ఇచ్చిన రిపోర్టుతో బహిర్గతం అయింది. ఈ నేపథ్యంలో వచ్చిన 610 జీవోను అమలు చేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా సీమాంధ్ర నాయకత్వం పట్టించుకోలేదు. తదనంతరం గిర్ గ్లాని కమిషన్ కూడా స్థానికత, ఉద్యోగాల విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వులను ఎన్నిసార్లు, ఎన్ని రకాలుగా ఉల్లంఘించిందో సవివరంగా తెలిపింది. కానీ నాటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

### కూల్ డ్రింక్ వల్ల జరిగే అనర్థాలు..

### మలిదశ తెలంగాణ ఉద్యమం..




ఈ నేపథ్యంలో 2001 ఏప్రిల్ 27న కె.చంద్రశేఖర్ రావు తన ఎమ్మెల్యే పదవితో పాటు టీడీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి రాష్ట్ర సాధనే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీని స్థాపించారు. 2009లో హైదరాబాద్ ఫ్రీ జోన్ అంటూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల విద్యార్థి, ఉద్యోగ సంఘాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఇక స్వరాష్ట్ర సాధనే పరిష్కార మార్గమని ఉద్యమించిన తెలంగాణ సమాజానికి మద్దతుగా 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు ఉపక్రమించడం, తర్వాత డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోం మంత్రి పి. చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని ప్రకటించారు. మరోవైపు సీమాంధ్ర ప్రాంతాల నుంచి వ్యతిరేకత ఎదురైంది. ఈ వివాదాల కారణంగా ప్రక్రియ కొంతకాలం వాయిదా పడింది.

ఉగ్రవాదంపై పోరాటం ఆగలేదు.. ఈసారి విధ్వంసమే : ప్రధాని నరేంద్రమోదీ

రాష్ట్ర ఆవిర్భావం దిశగా..

2010లో కేంద్రం తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇది కాలయాపన చేయడానికేనని తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తూనే మరోవైపు పోరాటాన్ని కొనసాగించారు. జేఏసీ ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్, సహాయ నిరాకరణ, సకల జనుల సమ్మె, సాగరహారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అసంఖ్యాక విద్యార్థుల ఆత్మ బలిదానాలు అందర్నీ కలిచి వేశాయి. సకల జనుల పోరాట ఫలితంగా 2013లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. 2014 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ పున ర్విభజన బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందింది. 2014 జూన్ 2న తెలంగాణ అధికారికంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించింది.

పోరాటాలకు చిరునామా..

తెలంగాణ ఉద్యమానికి ప్రధాన కారణాలు.. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అసమానతలు. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు తర్వాత, "నీళ్ళు, నిధులు నియామకాల" కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం, సాంస్కృతికంగా తెలంగాణ భాష, యాస, సంప్రదాయాలు, పండుగలు (బతుకమ్మ, బోనాలు) సీమాంధ్ర ఆధిపత్యంలో నిరాదరణకు గురయ్యాయనే భావన కలిగింది. ఈ అంశాలన్నీ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించాయి. రాజకీయ పార్టీలన్నీ జేఏసీగా ఏర్పడి రాష్ట్ర సాధనలో భాగస్వాములు కావడం, నాడు కేంద్రంలో అధికార, విపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు మద్దతు ఇవ్వడం చారిత్రాత్మకం. ఆరు దశాబ్దాలుగా ప్రజల పోరాట ఫలితంగా, వందలాది మంది అమరుల త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

# ముస్లిం ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్?పై విమర్శలు'

మొదటి పేజి తరువాయి

'2026తో మమతా బెనర్జీ పదవీకాలం ముగుస్తుంది'

బంగాల్? ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బంగాల్?లో వచ్చే ఏడాది బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్?ను విమర్శించి, మన దేశ తల్లుల, సోదరీమణులను అపహస్యం చేస్తుందని ఆరోపించారు. అందుకే 2026లో వచ్చే ఎన్నికల్లో ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. "అనేక ఏళ్లుగా కమ్యూనిస్టులు బంగాల్?ను పాలించారు. ఆ తర్వాత వచ్చిన మమత, మా, మాతి, మనుష్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ ఆ తర్వాత రాష్ట్రాన్ని అక్రమ చొరబాట్లకు, నేరాలకు, దాడులకు అడ్డాగా చేశారు. మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు."

**అమిత్ షా, కేంద్ర హోంమంత్రి**

**రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే ముర్షిదాబాద్ అల్లర్లు**



బంగాల్?ను అక్రమ చొరబాట్లకు, మహిళలు, హిందువులపై దాడులకు అడ్డాగా మార్చిందని అమిత్? షా దుయ్యబట్టారు. బీఎస్?ఎఫ్ కోసం అవసరమైన భూమిని టీఎంసీ ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. బీఎస్?ఎఫ్?కు అవసరమైన భూమిని కేటాయిస్తే అక్రమ చొరబాట్లను అడ్డుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల ద్వారానే ఆ పార్టీ అధికారంలో ఉంటుందని, అందుకనే భూమిని కేటాయించడం లేదని చెప్పారు. ఇటీవల జరిగిన ముర్షిదాబాద్ అల్లర్లు రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే జరిగాయని విమర్శించారు. కేంద్ర హోం శాఖ అల్లర్లను అదుపులోకి తీసుకువచ్చేందుకు బీఎస్?ఎఫ్ బలగాలను మోహరించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.

# మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

అందాల పోటీలపై హరీశ్‌రావు మండిపడ్డారు. "అందాల పోటీల కోసం ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న మిస్ ఇంగ్లండ్, ఒకరు తనతో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించడం చూశాం. కేవలం విందులు, వినోదాల కోసమే ఈ పోటీలు నిర్వహించారు తప్ప, దీనివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు రావడం మినహా మరే ప్రయోజనం లేదు" అని ఆయన అన్నారు. మూసీ ప్రక్షాళన, 'హైడ్రా' వంటి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికొదిలేసిందని దుయ్యబట్టారు.

### తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై ఆగ్రహం

ఉద్యమ సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెస్తానన్న మార్పు? తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన తల్లి విగ్రహాన్ని మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని ప్రశ్నించారు. రాజీవ్ యువశక్తి పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.



### కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తారా?

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. "కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఆయన ప్రవేశపెట్టిన రైతు బంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను రద్దు చేస్తారా? ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు, వాటిని తీసేస్తారా? అద్భుతమైన సచివాలయాన్ని నిర్మించారు, దాన్ని కూల్చేస్తారా? హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే, దాన్ని కూడా తొలగిస్తారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని హరీశ్‌రావు విమర్శించారు. "దేవుడి మీద ఒట్టేసి మరీ మాట తప్పిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# దేశంలో 3,758కి చేరిన కొవిడ్ యాక్టివ్ కేసులు..

మొదటి పేజి తరువాయి

డబ్ల్యూహెచ్‌వో ఏమందంటే?

కొవిడ్ మళ్లీ వ్యాప్తి చెందుతుండటంపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల స్పందించింది. వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను 'పర్యవేక్షణలో ఉన్న వేరియంట్లు'గా వర్గీకరించింది. పలు దేశాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ.1.8.1 వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ల వ్యాప్తి, ఆస్పత్రుల్లో చేరికలు ఒకేసారి పెరుగుతున్నా.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందన్న సూచనలు ఏమీ లేవని మే 23న పేర్కొంది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ లక్షణాలు, ప్రభావాన్ని కట్టడి చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు తెలిపింది.

**ఆపరేషన్ సిందూర్‌పై 'వ్యాసరచన' పోటీ.. ప్రైజ్ మనీ ఎంతంటే!**

**ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువే.. అప్రమత్తంగా ఉండాలి: ఐసీఎంఆర్**



మరోవైపు, ఐసీఎంఆర్ వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జీనోమ్ సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఒమిక్రాన్ జాతికి చెందిన ఉప రకాలుగా తేలింది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ శరవేగంగా విస్తరించడానికి ఒమిక్రాన్ కారణమన్న విషయం తెలిసిందే. అయితే, ఎల్ఎఫ్.1, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్. 1, ఎన్‌బీ. 1.8.1 వంటి వేరియంట్లను మన దేశంలో గుర్తించగా.. వీటిలో మొదటి మూడు వేరియెంట్లే ప్రబలంగా ఉన్నట్లు ఐసీఎంఆర్ చీఫ్ రాజీవ్ బహల్ ఇటీవల తెలిపారు. కొవిడ్ కేసుల పెరుగుదలపై ఇటీవల రాజీవ్ బెహల్ 'పీటీఐ'వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తొలుత దక్షిణ భారతదేశం నుంచి నమోదైన కేసులు.. ఆ తర్వాత పశ్చిమం నుంచి, ఇప్పుడేమో ఉత్తర భారతం నుంచి వస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులన్నింటినీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వెలెన్స్ ప్రోగ్రామ్ ద్వారా మోనిటరింగ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఈ ఇన్‌ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందన్న ఆయన.. ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. "ఎప్పుడైనా ఇన్ఫెక్షన్లు పెరిగితే.. మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వైరస్ వ్యాప్తి ఎంత మేరకు ఉంది అనేది మొదట చూడాలి. గతంలో కొవిడ్ 19 వచ్చినప్పుడు కేసులు రెండు రోజుల్లోనే రెట్టింపు కావడం మనం చూశాం. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇక రెండోది, కొత్త వేరియంట్లు రోగనిరోధక శక్తిపై ఏమేరకు ప్రభావం చూపుతున్నాయనేది చూడాలి. మూడోది, వైరస్ తీవ్రత ఎంతో చూడాలి. గతంతో పోలిస్తే.. ఈ వేరియంట్‌లో అంత తీవ్రత కనబడటంలేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదుగానీ, అప్రమత్తంగా, సర్వసన్నద్ధతతో ఉండాలి" అని సూచించారు.

# ఆ పార్టీ సైకోలకు బుద్ధి మాత్రం రాలేదని

మొదటి పేజి తరువాయి

సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభివృద్దే లక్ష్యంగా ఆరు సూత్రాల గురించి చెప్తుంటే.. వైసీపీ మాత్రం క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరిస్తోందని మండిపడ్డారు. ఏపీ ప్రజలు సైకిల్‌తో కొట్టి 11 స్థానాలకే పరిమితం చేసినా ఆ పార్టీ సైకోలకు బుద్ధి మాత్రం రాలేదని తీవ్రంగా స్పందించారు. వైసీపీ నేతలు, బ్లూ మీడియా ఆంధ్రప్రదేశ్ నాశనాన్ని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

### కడుపుమంట..!

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ..'కడప వేదికగా మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ, ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. విద్యా శాఖ మంత్రిగా లోకేశ్ చేపట్టిన సంస్కరణలు చూసి ఓర్వలేని స్థితికి ఆ పార్టీ చేరింది. ప్రతిపక్షంలో రాజీలేని పోరాటం, అధికారం చేపట్టాక రాష్ట్ర అభివృద్ధి కోసం మా యువ నాయకుడు పడుతున్న తపన చూసి జగన్ రెడ్డి ఆయన మాజీ మంత్రులు కడుపుమంటతో రగలిపోతున్నారు. మహానాడులో రాష్ట్ర భవిష్యత్ కోసం లోకేశ్ బాబు ఆరు సూత్రాలను ప్రతిపాదిస్తే.. వైసీపీ మాత్రం తమ డీఎన్ఏలోని క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరించింది. వైసీపీ ఆవిష్కరించిన ఆ నాలుగు అంశాలేంటో ఏపీ ప్రజలను తెలియాలి.

### సైకో చేష్టలు..



ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేదిక వద్ద వైసీపీ శ్రేణుల ఆగడాలు శ్రుతిమించాయి. ఓ చిన్నారి వేసుకెళ్తున్న సైకిల్‌ను లాక్కుని గాల్లోకి ఎగరేశారు. ఆ చిన్నారి తన సైకిల్ ఇవ్వమని ఏడుస్తూ వేడుకుంటున్నా కాళ్లతో తొక్కి పైశాచిక ఆనందం పొందారు. తెనాలిలో రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్ సభ్యులైన ముగ్గురికి పోలీస్ ట్రీట్మెంట్ ఇస్తే వాళ్లను జగన్ రెడ్డి పరామర్శిస్తాడట. ఆ ముగ్గురి క్రిమినల్ హిస్టరీ చూస్తే ఒక్కొక్కరిపై 9 కేసులు ఉన్నాయి. తిరుమల క్యూలైన్‌లో కాకినాడకు చెందిన వైసీపీ నేత అచ్చారావు.. టీటీడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశాడు. ఆ నినాదాలను వైసీపీ పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ చేసింది. తీరా చూస్తే అతని వైసీపీ నాయకుడని, ఉద్దేశ్వపూర్వకంగానే నినాదాలు చేసినట్లు తేలింది.

### పరీక్షలనీ వదలరా..!

ఇక పదో తరగతి పరీక్షా పత్రాల రీవాల్యుయేషన్ అంశాన్నీ వైసీపీ రాద్ధాంతం చేస్తోంది. 2022లో రీవాల్యుయేషన్ కోసం 41,694 దరఖాస్తులు వస్తే 8,235 స్క్రిప్టులకు(20 శాతం) సంబంధించి మార్కుల్లో మార్పులొచ్చాయి. 2023లో 61,887 దరఖాస్తులు వస్తే 10,987 స్క్రిప్టుల(18 శాతం) మార్కుల్లో మార్పులు గుర్తించారు. అలాగే 2025లో 66,363 దరఖాస్తులు వస్తే 11,175 స్క్రిప్టుల(18 శాతం) మార్కుల్లో మార్పులొచ్చాయి. ఈ ఏడాది మొత్తం మూల్యాంకనం జరిగిన స్క్రిప్టుల్లో వ్యత్యాసం గమనిస్తే కేవలం 0.006 శాతం మాత్రమే. కానీ, వైసీపీ మాత్రం లక్షలాది మంది విద్యార్థుల మనస్సుల్లో అనుమానాలు రేకెత్తించేలా వ్యవహరిస్తోంది. బ్లూ మీడియాతో వైసీపీ పేటీఎం బ్యాచ్ ఈ రాష్ట్రం నాశనమైపోవాలని కోరుకుంటోంది.

### ఏ వ్యవస్థా బాగుండకూడదా?

ఏపీలో ఏ వ్యవస్థా బాగుండకూడదని వారంతా ఆశపడుతున్నారు. ప్రజలు అన్యాయానికి గురైపోవాలని, రాష్ట్రం అధోగతి పాలవ్వాలని, వైసీపీ అధికారంలోకి రావాలనే లక్ష్యాలతో బ్లూ మీడియా పత్రికలో వార్తలుంటున్నాయి. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు ఒక రాజకీయ పార్టీకి, ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి వస్తుండటం చాలా దురదృష్టకరం. ప్రజలు వైసీపీ అరాచకాలను గమనించే ఏడాది క్రితం సైకిల్‌తో కొట్టి 11 సీట్లకు పరిమితం చేశారు. ప్రజలు ఛీకొట్టినా ఇంకా బుద్ధి రాదా?. అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన స్కాములన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నా సిగ్గు లేదా?. వైసీపీ హయాంలో చేసిన పాపాలు ఒకటా..రెండా. భగవంతుడు అన్నీ చూస్తున్నాడు. అనుభవించక తప్పదని' అన్నారు.

# సిక్కింలో భారీ వర్షాలు, వరదలు

వరదల్లో చిక్కుకున్న తెలుగువారి

తరలింపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

ఆధ్వర్యంలో సహాయక చర్యలు

విజయనగరం తహసీల్దార్ కూర్మనాథరావు

కుటుంబం లాచుంగ్‌లో చిక్కుకుపోయిన వైనం

సిక్కింలో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటంతో లాచుంగ్ తదితర ప్రాంతాల్లో చిక్కుకుపోయిన తెలుగు కుటుంబాలను సురక్షితంగా స్వస్థలాలకు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా స్పందించింది. ఈ మేరకు తక్షణ చర్యలు చేపట్టినట్లు నేడు ఓ ప్రకటనలో వెల్లడించింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో, వారిని సత్వరమే తరలించడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం తెలిపింది. బాధితుల్లో విజయనగరం తహసీల్దార్ కూర్మనాథరావు కూడా ఉన్నారు. ఆయన తన కుటుంబంతో సహా గత మూడు రోజులుగా లాచుంగ్‌లో చిక్కుకుపోయారు. ఆయన కుటుంబ సభ్యులు ఎం. ఉమ (38), దీక్షిత (15), జయాంశ్ నారాయణ (6) ఉన్నట్లు సమాచారం. వారి భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రెసిడెంట్ కమిషనర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యదర్శి రవిచంద్ర ఆదేశాల మేరకు, ఏపీ భవన్ బృందం స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. మంగన్ జిల్లా కలెక్టర్ అనంత్, ఎస్పీ చుంగ్తాన్ అరుణ్ టాటల్ తో పాటు సిక్కిం డీజీపీ శ్రీధరరావు కూడా ఈ సహాయక చర్యల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం కొండచరియలు విరిగిపడటంతో ప్రభావిత ప్రాంతాలకు వెళ్లే రహదారులు పూర్తిగా మూసుకుపోయాయి. అయితే, సోమవారానికల్లా పునరుద్ధరణ పనులు పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. చిక్కుకున్న వారందరూ సురక్షితంగా ఉన్నారని, వారిని క్షేమంగా ఇళ్లకు చేర్చేందుకు ఏపీ భవన్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటోందని అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో మే 29 నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా సంభవించిన కొండచరియలు, వరదలు, ఆకస్మిక వరదలు, పిడుగుపాటు ఘటనల్లో ఇప్పటివరకు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 1,500 మంది పర్యాటకులు సిక్కింలో చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 115 మంది లాచెన్‌లో, 1,350 మంది లాచుంగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, సిక్కింలోని మంగన్ జిల్లాలో 11 మంది పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి తీస్తా నదిలో పడిపోయింది. ఈ దురదృష్టకర ఘటనలో ఒకరు మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఎనిమిది మంది ఆచూకీ గల్లంతైంది. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# సంపాదకీయం

## సమతా భావం సాకారమయ్యేదెన్నడు

'మీరు షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తి అయినందుకు మిమ్మల్ని గౌరవించడం లేదు. మీరు దళితుడైనందువల్ల ఈ పదవి మీకు లభించలేదు. ప్రజాజీవనంలో ఎంతో అనుభవమున్న మీకున్న ప్రతిభ వల్లే మీకీ పదవి వచ్చింది' అని 1998లో తొలి దళిత స్పీకర్ అయిన జిఎంసి బాలయోగిని అభినందిస్తూ రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడు రామకృష్ణ సూర్యభాను గవాయి లోక్‌సభలో చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోదగ్గది. గత వారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పదవికి పూర్తి అర్హుడు. తండ్రి వారసత్వంలో బౌద్ధమతస్తుడుగా కొనసాగుతున్న జస్టిస్ గవాయి జస్టిస్ కెజి బాలకృష్ణన్ తర్వాత 18 సంవత్సరాలకు సీజేఐ అయిన రెండో దళితుడు. తనకు అర్హతలు ఉన్నప్పటికీ దళితుడినైనందువల్లే ఈ పదవి దక్కిందని జస్టిస్ బిఆర్ గవాయి 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైనప్పుడు అంగీకరించారంటే దేశంలో దళితులకు ప్రతి 10 ఏళ్లకో, 15 ఏళ్లకో ఏదో ఒక ఉన్నత పదవి ఇచ్చి కన్నీరు తుడవడం మన దేశంలో సాధారణమయిందని అర్థం చేసుకోవచ్చు. 'భారతదేశంలో ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే కాదు, ఒకే విలువ ఉండాలి' అని బాబాసాహెబ్ అంబేడ్కర్ చేసిన వ్యాఖ్యలు ఎప్పటికైనా నిజం అవుతాయని ఆర్ఎస్ గవాయి కలలు కన్నారు. కాని ఈ మాటలు ఇప్పట్లో నిజమయ్యే అవకాశాలు లేవని ఆయన కుమారుడు జస్టిస్ గవాయికి ఆదివారం నాడు మహారాష్ట్ర బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జరిగిన తీరును బట్టి అర్థమైంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ముంబై పోలీసు కమిషనర్ వంటి ఉన్నతాధికారులే హాజరు కాలేదు. 'మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి సీజేఐ వంటి ఉన్నత పదవికి ఎంపికైన తర్వాత రాష్ట్రానికి తొలిసారి వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం వారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలి. నేను నాకు లభించాల్సిన గౌరవం గురించి మాట్లాడడం లేదు. ఒక రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థకు ఇవ్వాల్సిన గౌరవం గురించి మాట్లాడుతున్నాను' అని ఆయన స్పష్టంగా చెప్పాల్సి రావడం విషాదకరం. ఇదే మహారాష్ట్రకు చెందిన జస్టిస్ డివై చంద్రచూడ్ సీజేఐ అయిన తర్వాత స్వరాష్ట్రానికి వెళ్లినప్పుడు ఇదే విధంగా ప్రోటోకాల్ ఉల్లంఘన ఎందుకు జరగలేదు? అత్యంత సంక్లిష్టమైన సమయంలో సీజేగా బాధ్యతలు చేపడుతున్న జస్టిస్ గవాయి కేవలం ఆరు నెలలే ఈ పదవిలో ఉంటున్నప్పటికీ తనదైన ముద్ర వేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అనుసరిస్తున్న వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. అంబేడ్కర్ అనుయాయుడుగా ఆయనతో పాటు బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఆర్ఎస్ గవాయి కుమారుడైన జస్టిస్ గవాయిపై రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ఉన్నది. ఆయన ఇచ్చే ప్రతి తీర్పును విమర్శకులు ఈ దృష్టితో చూసే అవకాశాలున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించిన బెంచ్‌లో ఉన్న జస్టిస్ గవాయి ఎస్సీ ఎస్టీ వర్గీకరణను కూడా సమర్థించారు. మానవహక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ ఇచ్చినా, మోదీపై చేసిన వ్యాఖ్యల ఆధారంగా రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడం సరైంది కాదని చెప్పినా, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ ప్రసాదించినా, నేరస్తుల ఇళ్లను వారు నేరాలు చేశారన్న కారణంగా కూలగొట్టడం 'రూల్ ఆఫ్ లా' కు వ్యతిరేకమని ప్రకటించినా జస్టిస్ గవాయి తనదైన ప్రజాస్వామిక వైఖరిని ఇప్పటికే తన తీర్పుల ద్వారా స్పష్టం చేశారు. దేశంలో ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవులు నిర్వహించడం అంత సులభం కాదు. ఉన్నత పదవుల్లో ఉన్న వారిని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడం కోసం రకరకాల శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో గత పది సంవత్సరాల్లో జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు ఆయనకు ముందున్నవారిలో కొందరు సీజేఐలు కూడా వివాదాస్పదులయ్యారు. అయినా రాజకీయ నాయకులతో పోలిస్తే న్యాయవ్యవస్థలో వివాదాస్పదులైన వారి సంఖ్య తక్కువే. అత్యంత క్లిష్టమైన సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి అయిన తెలుగు వాడు జస్టిస్ రమణ తన పదవిని కత్తిమీద సాములా నిర్వహించినా ఆయనకు లభించినంత ప్రచారం, ఆదరణ మరే సీజేఐకి లభించలేదు. జస్టిస్ రమణకు ఉన్న జనాదరణ చూసిన తర్వాత అంతటి ఆదరణ తనకు లభిస్తుందా అన్న అనుమానం తనకు కలుగుతోందని ఆయన తర్వాత సీజేఐ అయిన జస్టిస్ లలిత్... జస్టిస్ రమణ వీడ్కోలు సందర్భంగా అన్నారు. ఇటీవల జస్టిస్ రమణ పుస్తకం 'నారెటివ్స్ ఆఫ్ బెంచ్ ఎ జడ్జి స్పీక్స్' అన్న పుస్తకాన్ని జస్టిస్ బిఆర్ గవాయి ఆవిష్కరించినప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులే కాదు, దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో జస్టిస్ రమణ తన ఆదరణను ఏ మాత్రం కోల్పోలేదని అర్థమవుతోంది. న్యాయమూర్తులు ప్రజలకు దూరంగా ఒంటరిగా జీవించకూడదని, న్యాయవ్యవస్థ సామాన్యులకు అందుబాటులో ఉండాలని జస్టిస్ రమణ ఆశించారని, ఒకరకంగా జస్టిస్ రమణ 'ప్రజల న్యాయమూర్తి' అని జస్టిస్ బిఆర్ గవాయి ప్రశంసించారు. తాను, జస్టిస్ రమణ ఇద్దరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చామని, కుటుంబంలో ఎవరూ న్యాయవాది కాకపోయినా తాము న్యాయవాద వృత్తి చేపట్టి అంచెలంచెలుగా పైకి ఎదిగామని ఆయన చెప్పారు. న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయాలనే దీర్ఘకాలిక దృష్టితో జస్టిస్ రమణ పనిచేశారని, తాను ఆయన మార్గదర్శకత్వంలో నడుస్తానని జస్టిస్ గవాయి చెప్పడం గమనార్హం. జస్టిస్ రమణ హయాంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు చెందిన 9మంది న్యాయమూర్తులను నియమించారని, తొలిసారి సుప్రీంలో మూడోవంతు ప్రాతినిధ్యం మహిళలకు కల్పించారని ఆయన గుర్తు చేశారు.

# అఖిలపక్షం వేళ అనైక్యత!



దేశం కోసం సమష్టిగా కదలాల్సిన సందర్భాల్లో సైతం కలవలేనంతగా అధికార విపక్షాలు ఎడ మొహం పెడమొహంగా మారాయి. పెహల్‌గామ్‌లో గత నెల 22న ఉగ్రవాదులు సాగించిన మారణ కాండ మొదలు మన ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, ఈ నెల 10న కాల్పుల విరమణ, పాకిస్తాన్ దురాలోచనలూ వగైరా ప్రపంచానికి తెలియజెప్పేందుకు అధికార, విపక్ష ఎంపీలతో ఏర్పాటు చేసిన ఏడు అఖిలపక్ష బృందాల కూర్పు ప్రక్రియ వివాదాస్పదంగా మారటం దీన్ని చాటుతోంది. మన దేశంనుంచి సమష్టి స్వరం వినబడితే దాని ప్రభావం వేరుగా వుంటుంది. పాకిస్తాన్ సైతం ఇదే తరహాలో అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపటానికి సన్నాహాలు చేసుకుంటున్నది. కనీసం ఇందుకోసమైనా విభేదాలు పక్కనబెట్టి ఒక్కటై నిలబడదామన్న స్పృహ అటూ ఇటూ కరువవుతోంది. ఏ దేశంలోనూ ఇలా వుండదు. అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రం (డబ్ల్యూటీసీ)పై ఉగ్రదాడి మొదలు ఇందుకు ఎన్నయినా ఉదాహరణలివ్వొచ్చు. 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరుతో అమెరికా అఫ్గాన్‌ను వల్లకాడు చేసింది. చివరకు ఒరిగిందేమీ లేదు. అఫ్గాన్‌నుంచి అవమానకరంగా నిష్క్రమించాల్సి వచ్చింది. అయినా అక్కడి విపక్షం మౌనంగా ఉండిపోయింది. కానీ ఇక్కడలా కాదు. యూపీఏ హయాంలో ముంబైపై ఉగ్రదాడి, దానికి వెనకాముందూ జరిగిన అనేకానేక ఉదంతాల్లో మన దేశంలో అధికార పక్షంపై విపక్షం విరుచుకుపడటం, యక్షప్రశ్నలు వేసి ఇరుకున పడేసే ప్రయత్నం చేయటం రివాజుగా మారింది. యూపీఏ హయాంలో బీజేపీ విపక్షంలోవుండి ఏం చేసేదో, ఇప్పుడు కాంగ్రెస్ సైతం ఆ పనే చేస్తోంది. పుల్వామా ఉగ్రదాడి సమయంలో మరీ దారుణం. జవాన్ల త్యాగాలూ, వారు దెబ్బకు దెబ్బ తీసిన వైనమూ 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో చర్చనీయాంశంగా మారటం ఆశ్చర్యపరిచింది. ఈ ఉదంతాలను బీజేపీ తనకను కూలంగా మలుచుకునే ప్రయత్నం చేయగా, ప్రభుత్వ వైఫల్యంపై విపక్షం చాటింపు వేసింది. అయితే మన దేశంలోనూ ఒకప్పుడు అధికార, విపక్షాలు కలిసికట్టుగా పనిచేసిన ఉదంతాలు లేకపోలేదు. ఇందుకోసం ఎన్నడో 1971 నాటి భారత్%–%పాక్ యుద్ధం వరకూ పోనవసరం లేదు. 1994లో కశ్మీర్‌పై భారత్ వైఖరిని వివరించటానికి నాటి ప్రధాని పీవీ నరసింహారావు రూపొందించిన అఖిలపక్ష బృందానికి నేతృత్వం వహించింది అప్పటి విపక్ష నేత అటల్ బిహారీ వాజపేయి! పాతికేళ్ల క్రితం కార్గిల్ యుద్ధ సమయంలో నాటి బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమూ, కాంగ్రెస్‌తోసహా విపక్షాలూ దేశభద్రత కోసం కలిసికట్టుగా పనిచేశాయి. కానీ ఇప్పుడెందుకు పరస్పరం తప్పులు వెదుక్కొనే తాపత్రయాన్ని ప్రదర్శిస్తున్నట్టు? దేశంలో తక్షణం వచ్చే ఎన్నికలేమీ లేవు. అయినా పెహల్‌గామ్‌ను రాజకీయంగా వినియోగించుకోవటానికి అటూ ఇటూ పోటీపడుతున్నారు. త్రివిధ దళాల అధికార ప్రతినిధులు చెప్పేవరకూ ఆగకుండా ఇష్టానుసారం ఉన్నవీ లేనివీ ప్రచారం చేసి, విపక్షాలను పాకిస్తాన్ అనుకూలురుగా, దేశద్రోహులుగా చూపటానికి బీజేపీ శ్రేణులూ, సాను భూతిపరులూ చేయని ప్రయత్నం లేదు. తొలి ప్రధాని నెహ్రూ ఉదారంగా పాకిస్తాన్‌కు నదీజలాలు, భారీయెత్తున సొమ్ము కట్టబెట్టారని బీజేపీ నేతలు ఇంకా ఆరోపణలు గుప్పిస్తూనే వున్నారు. ఒకపక్క అఖిలపక్షాన్ని పంపుతూ మాట్లాడాల్సిన మాటలేనా ఇవి? వీటిని ఎలా ఎదుర్కోనాలో తెలియక ఇష్టానుసారం మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చులకనవుతున్నారు. యుద్ధ విమానాలు ఎన్ని కూలాయి... మనవైపు జరిగిన నష్టమెంత అంటూ రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఇవి అడగకూడని ప్రశ్నలేమీ కాదు... కానీ అందుకు తగిన వేదికను ఎంచుకోవాలని కూడా ఆయనకు తోచదు. ఇంతకూ అఖిలపక్ష బృందాల కూర్పుపై ఇంత వివాదం ఎందుకొచ్చినట్టు? విపక్షాలను విశ్వా సంలోకి తీసుకుని, వారు పంపిన పేర్లనుంచి ఎంపికచేసే కనీస మర్యాద అధికార పక్షం పాటించివుంటే సమస్య తలెత్తేది కాదు. విపక్షానికి ఆలోచించే శక్తిసామర్థ్యాలు లేవన్నట్టు సర్కారు ప్రవర్తించింది. కాంగ్రెస్ పార్టీ నలుగురు సభ్యుల పేర్లు పంపితే వారిలో ఒక్కరినే ఎంపిక చేసింది. పోనీ సర్కారు ఎంచుకున్నది కూడా సమర్థుల్నే కదా అనే సర్దుబాటు ధోరణి కాంగ్రెస్‌కు లేదు. అసలు ఆ పార్టీ నుంచి వెళ్లిన జాబితాలో సల్మాన్ ఖుర్షీద్, శశిథరూర్, మనీష్ తివారీ తదితరుల పేర్లు ఎందుకు లేకుండా పోయినట్టు? సీనియర్ నేత ఖుర్షీద్‌ను ఎంపిక చేసిన ప్రభుత్వం తీరా ఆయన సీనియారి టీని కాదని జేడీ(యూ) నేత సంజయ్ ఝాకు సారథ్య బాధ్యతలు ఎందుకిచ్చినట్టు? సమష్టి స్వరం వినబడాల్సిన ఈ సమయంలో ఇన్ని లుకలుకలుండటం మంచిదేనా? ఇంత రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ చివరకు ఈ వివాదాన్ని పొడిగించదల్చుకోలేదని చేతులెత్తేసింది. కానీ ఎప్పుడూ వీరంగం వేసే అలవాటున్న తృణమూల్ మాత్రం ప్రభుత్వం ఎంపిక చేసిన సభ్యుణ్ణి తప్పుకోమని చెప్పింది. దాంతో ప్రభుత్వం తగ్గి ఆ పార్టీ అధినేత మమతా బెనర్జీ సూచించిన నేతకు స్థానం కల్పించింది. అఖిలపక్షం పంపటంలోని ఉద్దేశమే సమష్టితత్వాన్ని, ఈ దేశ సంకల్పాన్ని, పాకిస్తాన్ కుయుక్తులను చాటడానికైనప్పుడు సభ్యుల ఎంపిక వివాదాస్పదం కాకుండా ప్రభుత్వం చూడాల్సింది. ఈమధ్య ఆపరేషన్ సిందూర్ మొదలుకొని పార్టీ వైఖరికి భిన్నంగా పలు ప్రకటనలిస్తూ సంచలనం సృష్టిస్తున్న శశిథరూర్‌ను కాంగ్రెస్ ఎంపిక చేయకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ ఆయన్ను ఏరికోరి ఎంపిక చేయటం కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టడానికేనన్న విషయంలో ఎవరికీ సందేహం అక్కర్లేదు. ఏదేమైనా ఇలాంటి సంక్షోభ సమయాల్లో అవసరమైన సంయమనం, హుందాతనం ఇరువైపులా కనబడకపోవటం దురదృష్టకరం

# విశ్వ వేదికలపై తెలంగాణ తేజం



రాజకీయ నాయకులపై విశ్వాసం కలిగేది వారికి ఉన్న పదవితో కాదు, వాళ్లు చేసే పనులతో. ముమ్మాటికీ ఇదే నిజమని నిరూపిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్). గత కొన్నేండ్లుగా అంతర్జాతీయంగా ఆయనకు లభిస్తున్న గౌరవమే అందుకు తార్కాణం. ప్రపంచస్థాయి వేదికల నుంచి కేటీఆర్‌కు వరుసగా ఆహ్వానాలు అందుతున్నాయి. గ్లోబల్ ఫోరమ్‌లకు ఆహ్వానితుడిగా ఆయన ఎంపికవుతున్నారు. తద్వారా తెలంగాణ అభివృద్ధి నమూనాను ప్రపంచం ముందుంచే అవకాశాన్ని ఆయన తరచూ పొందుతున్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగంలో ప్రపంచహబ్‌గా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమెరికా, యూరప్, మధ్యప్రాచ్య దేశాలు, ఆసియా పర్యటనల ద్వారా కేటీఆర్ విదేశీ పెట్టుబడులను ఆకర్షించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ కంపెనీలకు నూతన గమ్యంగా మార్చారు. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వంటి అంతర్జాతీయ సదసుల్లో పాల్గొనడం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. అంతేకాదు, తద్వారా దేశానికీ పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. అయితే, తాజాగా కేటీఆర్ మరో అంతర్జాతీయ ఆహ్వానాన్ని అందుకోవడం ముదావహం. లండన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ 'ఆటోమొబైల్-ఇంజినీరింగ్ సర్వీసెస్ సంస్థ ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్' యూకేలోని వార్విక్ టెక్నాలజీ పార్క్‌లో ఏర్పాటుచేసిన తమ నూతన కేంద్రాన్ని ప్రారంభించవలందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ఈ నెల 30వ తేదీన ఆయన ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటుచేసిన ప్రముఖ కంపెనీ కేంద్రాన్ని కేటీఆర్ ప్రారంభించనుండటం తెలంగాణకు గర్వకారణం. తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ, ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్‌లో అగ్రగామిగా తీర్చిదిద్దిన కేటీఆర్ నాయకత్వాన్ని గుర్తించిన పీడీఎస్ఎల్ తమ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించుకోవడం గర్వకారణంగా భావిస్తున్నది. ఇదిలా ఉంటే, తెలంగాణకు చెందిన వ్యక్తికి ఈ గౌరవం దక్కడం రాష్ట్రానికి గర్వకారణం అని తెలంగాణవాదులు భావిస్తున్నారు. కేటీఆర్‌కు ఇటీవల మరో అంతర్జాతీయ గౌరవం లభించింది. ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జూన్ 20, 21 తేదీల్లో నిర్వహించనున్న 'ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్-2025' సదస్సుకు ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ ఫోరమ్ యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద వేదికగా గుర్తింపు పొందింది. కేటీఆర్ అనుభవాలు, ఆలోచనలు ఈ సదస్సులో పాల్గొనేవారికి ప్రేరణగా నిలుస్తాయని ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ సేఠి చెప్పడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలతో తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారాయి. తెలంగాణలో నాయకత్వం మారింది. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఐటీ, పారిశ్రామికరంగాల్లో కేటీఆర్ చేసిన అవిరళ కృషికి గాను ఇప్పటికీ అంతర్జాతీయంగా ఆయనకు ఆహ్వానాలు అందుతున్నాయి. ఇది ఆయన ప్రతిభకు, దూరదృష్టికి దక్కిన గౌరవంగానే భావించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నది. ఐటీ, పరిశ్రమల శాఖలకు మంత్రులుఉన్నారు. అయినా వారిని కాదని, విదేశీ పారిశ్రామిక దిగ్గజాలు, పలు సంస్థలు కేటీఆర్‌ను విశ్వసించడం ఆయన పనితనానికి, నిజాయితీకి, నిబద్ధతకు నిదర్శనం. ఇలాంటి ఆహ్వానాలు అధికారంలో ఉన్నప్పుడు అందుకోవడం సర్వసాధారణమే. కానీ, అధికారంలో లేకున్నా ఆయా సంస్థలు కేటీఆర్ వాక్చాతుర్యాన్ని ప్రపంచ వేదికలపై వినాలనుకోవడం కేటీఆర్ ప్రతిభను తెలియజేస్తున్నది. ప్రపంచ ఆర్థిక వేదిక, ఇతర గ్లోబల్ ఇండస్ట్రీ కార్యక్రమాలకు కేటీఆర్‌కు ఆహ్వానాలు రావడం%‰% తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి చర్యలు ఇంకా గ్లోబల్ వ్యాపారవర్గాల్లో ప్రేరణగా నిలుస్తున్నాయని చెప్పేందుకు ఉదాహరణలుగా మనం చెప్పవచ్చు. ఇటీవల జెనీవా, లండన్, సింగపూర్ వంటి నగరాల్లో నిర్వహించిన పారిశ్రామిక సదస్సుల్లో కేటీఆర్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. ఆయా దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపారు. తెలంగాణ నమూనా గురించి ఆయా వేదికలపై కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణలో ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రపంచస్థాయి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిపై ఉన్న దృష్టిని విదేశీ పరిశ్రమలు గుర్తించాయి. అందుకే యూకేలోని ఈ ప్రఖ్యాత కంపెనీ తమ తాజా సంస్థ ప్రారంభోత్సవానికి కేటీఆర్‌ను ఆహ్వానించిందని చెప్పవచ్చు. అంతేకాదు, 2022 లోనూ స్విట్జర్లాండ్ డబ్ల్యూఈఎఫ్ సదస్సులో తెలంగాణ ప్రతినిధిగా కేటీఆర్ హాజరయ్యారు. ఆ వేదికగా కేటీఆర్ ప్రసంగంపై అంతర్జాతీయ మీడియా స్పందించింది. దీంతో వివిధ కంపెనీల ప్రతినిధులతో వాణిజ్య సంబంధాలు ఏర్పడ్డాయి. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఒక నాయకునిలో ఉన్న గ్లోబల్ విజన్‌ను బయటపెట్టాయి. కేటీఆర్‌ను ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, అభివృద్ధి కాముకుడిగా యావత్ ప్రపంచం చూస్తున్నది. అందుకే ఇలాంటి సదస్సులు కేటీఆర్‌ను ప్రత్యేకంగా చూస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర ఈ ఆహ్వానాల ద్వారా మరింత దృఢమవుతున్నదనడంలో సందేహం లేదు. సాధారణంగా అధికారం కోల్పోయిన తర్వాత చాలామంది నాయకులు కనుమరుగవుతారు. కానీ, కేటీఆర్ మాత్రం అలాంటి నాయకులతో జతకలవడం లేదు. కేటీఆర్ నాయకత్వాన్ని యావత్ ప్రపంచం గుర్తిస్తున్నదనడానికి, కేటీఆర్ తెలంగాణ భవిష్యత్తు నాయకుడు అనడానికి ఇది నిదర్శనం. రాజకీయ పరిభాషలో 'అధికారమే శక్తి' అని చాలామంది భావిస్తారు. కానీ, అది అబద్ధమని, అధికారం లేకపోయినా విశ్వవేదికల విశ్వాసాన్ని చూరగొనవచ్చునని కేటీఆర్ నిరూపిస్తున్నారు.

# అడుసు తొక్కనేల.. కాలు కడుగనేల?

తొక్కడం ఎందుకు.. కడిగే ప్రయత్నం చేయడం దేనికి? తొక్కిన తర్వాత అంటకుండా ఉంటుందా.. కడిగినా మరకలు కనిపించకుండా పోతాయా? తొక్కేముందే ఆలోచించాలి.. తొక్కిఅడుసు తొక్కనేల.. కాలు కడుగనేల? న తర్వాత ఆలోచించాల్సిన అవసరం ఏ మాత్రం అక్కర్లే. కీర్తికిమరకలంటిస్తానంటే అపకీర్తి మూటగట్టుకోవాల్సిన పరిస్థితే. అపకీర్తిని అపరకీర్తిగా భావిస్తానంటే చరిత్రహీనమే. అతిథిదేవో భవఅన్న ఆదర్శ జీవనం నాది. తల్లిదండ్రుల తర్వాత అంతటి గౌరవం అతడికి. అలాంటివారికి మర్యాద చేస్తే తప్పుబట్టే అవకాశమే లేదు. కానీ, తలవంచే మాదిరి మర్యాదను అప్పగిస్తానంటేనే తప్పక తప్పుబట్టాల్సిందే. తరాల ముందు వంచుకు నిలబడాల్సిందే. విమర్శకు సహనం ఉంటుంది.. పొగడ్తకు హద్దుంటుంది. శృతిమించనంత వరకు ఏదైనా ఇంపే.. పరిధులు దాటితే ముమ్మాటికీ కంపే. చేసింది తప్పని ఎవరూ తేల్చాల్సిన అవసరం లేదు. చెప్పాల్సిన అవసరం అంతకన్నా లేదు. జరిగిన దానిని దిద్దుకునే యత్నం చేస్తే సర్లే అనుకుంటారు గానీ, పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టుగా చేసిందే చట్టం.. నడిచిందే మార్గం అన్నట్టుగా వ్యవహరిస్తే కీర్తి మూటగట్టుకోవడం ఏమో గానీ, అపకీర్తిని మోయాల్సిన అవశ్యం ఏర్పడుతుంది. చెంబివ్వడం వేరు, చెంబులో నీళ్లు నింపి అందివ్వడం వేరు. నీళ్లను చెంబుతో ఒలకబోస్తూ తడపడం ఇంకా వేరు. సాక్షిభూతాలుగా దృశ్యాలు కనిపిస్తున్నా దబాయింపులకు దిగడం దౌర్భాగ్యంగానే పరిగణించాల్సిందే. నీళ్లిస్తే తప్పనే సమాజమే కాదిది. తుడిచేందుకు తువాలు ఇస్తే గర్వంగా భావించే తాలూకిది. వచ్చినవారు అతిథులు కానే కాదు.. మున్ముందు మాట్లాడుకోవచ్చు గానీ, ప్రస్తుతానికి వారితో ఒనగూడే విషయమై స్పష్టతే లేదు. ఇంటికొచ్చినవారు అతిథులే అనుకోవడం సరే గానీ, వచ్చిన ప్రతి ఒక్కరూ అతిథులే అనడం సరికాదు. వచ్చినవారికి కడుపు నింపడంలో తప్పు లేదు.. తప్పు కానే కాదు. కానీ, సంప్రదాయాలు మరిచి వచ్చినవారి ముందు సాగిలపడేలా వ్యూహరచన చేసిన తీరే బాధాకరం. ఆలోచన ఎవరిదో, అనుకరణ మరెవరో గానీ, ఆడపడుచులతో పాదాలపై నీళ్లు పోయిస్తూ తుడుచుకునేందుకు తువాలు అందిస్తున్న తీరు, అందునా స్వయంగా తుడుస్తున్న తీరు హేయం. అడుసు తొక్కనేల.. కాలు కడుగనేల..? చూడకుండా కాలేస్తే చూసీచూడనట్టుగానే వ్యవహరించేవారేమో గానీ, చూసి మరీ కార్యానికి శ్రీకారం చుడితే బానిసత్వపు బీజాలకు ప్రేరణగా భావించాలా..



బరితెగింపు కార్యానికి గిరిగీసిన తీరు అనాలా? వాదనలు అక్కర్లేదు.. ప్రతివాదనలకు తావులేదు. కాళ్లకు నీళ్లివడం వేరు, కాళ్లు కడిగి తుడవడం మరింకా వేరు. తప్పొప్పులు.. మానమర్యాదలు.. సమయాన్ని బట్టి, సందర్భాన్ని అనుసరించి స్వీకరణ, సమర్పణలు జరగాలే తప్ప అసందర్భంగా, అన్యాక్రాంతంగా అన్నీ చేస్తానంటే అపహాస్యం తథ్యం, అపకీర్తి నిత్యకృత్యం. కాకతీయ రాజుల పాలనాసామర్థ్యం, కళాఖండాల సృష్టిని పెంచిపోషించిన ఔన్నత్యం, శత్రుమూకలపై ప్రదర్శించే పౌరుషం, ప్రజల జీవన విధానం, నరనరాన జనం జీర్ణించుకున్నపట్టుదల, పౌరుషాల గురించి ఎంత చెప్పినా తక్కువే. మాటకోసం ప్రాణాలైన వదులుకునే మడమతిప్పని తనం ప్రాంతవాసుల సొంతం. అతిథులను గౌరవించాలన్నా, మర్యాదలు ఇచ్చిపుచ్చుకోవాలన్నా ఓరుగల్లు బిడ్డల తర్వాతే ఎవరైనా. ఈ విషయాలను ప్రకటించడంలో అతిశయోక్తి కాదు, అతి అస్సలే లేదు. మంచికి తలవంచే తీరు, చెడు ఎదురైతే నిలదీసే ధైర్యశాలురు. రామప్ప ఓ కీర్తి కిరీటం. చరిత్రను సమస్తులకు బోధిస్తూ, ప్రత్యక్షులకు కంటికింపుగా కనిపిస్తూ తన స్థాయిని విశ్వవ్యాప్తంగా నిలుపుకొంటున్న అత్యద్భుతం. పేరు వింటేనే ఓ మధురం, కళారూపు చూస్తే మహదానందం. భంగిమల భవితవ్యం తేల్చడానికి, శిల్పాల సౌందర్యం తరచిచూడటానికి.. ఎంతకీ అంతుచిక్కనిదిగానే ఉంది, ఎప్పటికీ తేలని మహా రహస్యంగానే మారింది. ఒళ్లంతా కళ్లు చేసుకొని చూసినా, అణువణువు తడిమినా అర్థంగాని విషయాలెన్నో.. ఆ మాటకొస్తే విశేషాలు లెక్కకు మిక్కిలి. కట్టడమే ఓ మిస్టరీ. ఇసుకలో పేర్చిన కూర్పు.. ఎక్కడా కించిత్ వంకపెట్టడానికి కూడా అవకాశం కల్పించని కళాకారుల నైపుణ్యం.. శతాబ్దాలు గడిచినా చెక్కుచెదరని నిర్మాణ కౌశలం.. అన్నీ వింతలే, ఎన్నెన్నో ప్రత్యేక తీరుతెన్నులు. చరిత్ర గురించి, వీరనారీత్వం గురించి చెప్పడం మళ్లీ మళ్లీ వల్లె వేయడమే. తెలంగాణ బిడ్డ తెగిస్తే ఏం జరిగిందో మేడారానికి తెలుసు, ఐలమ్మ వారసులకు ఎరుక, బతుకు లేదని పాతేయాలని చూసినా ప్రపంచమంతా చుట్టొచ్చిన బతుకమ్మకు అంతకుమించి తెలుసు. గతం ఇంతకన్నా ఎంతో మధురం, మరెంతో ఘనం. అంతెందుకు మొన్నటిమొన్న కిరణుడు హెలీకాప్టర్ దిగీదిగంగానే రాళ్లిసిరిన రాయినిగూడెం, కుర్చీ నుంచి రోశయ్యను కదలకుండా చేసిన విధానం, అహంకారపు ఆంధ్రా పెత్తందారీని అడుగడుగునా నిలువరించిన పౌరుషపు నేలగా దీన్ని సమస్త జగత్తు చూసినదే. ఇంటికొచ్చిన అతిథులను కడుపునిండా సత్కరించి సాగనంపే సంప్రదాయం తెలంగాణ సొంతం. మర్యాద ఇచ్చిపుచ్చుకోవడంలో ఈ ప్రాంత ప్రజల తర్వాతే ఎవరైనా, ఎంతటి వారైనా. అంతటి ఘనకీర్తిని కాళ్లబేరానికి పెడితే చరిత్ర క్షమిస్తుందా.. తరాలు అంత తేలిగ్గా మర్చిపోతాయనుకోవాలా? పాలన- పథకాలు, మంచి-చెడు, రాజకీయం- రాజసం, వాదనలు- వితండవాదాలు, ఆరోపణలు- ప్రత్యారోపణలు, దుమ్మెత్తిపోసుకోవడం- ఒళ్లంతా పూసుకోవడం, అధికారం-ప్రతిపక్షం, ఇంటా-బయట.. ఇలా మనకు మనంగా ఎన్నైనా భరిస్తాం. ఇంట్లో ఎన్ని లొల్లులున్నా బయటకు మాత్రం ఒక్కటిగానే అనే తీరుకు పేటెంట్ మనమే. పరాయి ముందు అంతా ఒక్కటనే బడాయి చూపాల్సిందే, చూపుతున్నాం, చూపుతాం కూడా. కానీ, కాళ్లబేరానికి పెట్టి, త్యాగజీవి ఔన్నత్యాన్ని తాకట్టు పెడతానంటే ఇంటివాడైనా మంట్లె గలిపే రక్తం ఇక్కడి సొంతమే. రామలింగేశ్వరుడి సాక్షిగా హేమాహేమీల సౌజన్యంలో అందాల ఆరబోతకు వచ్చిన అతివలకు అతిథి మర్యాదల్లో సాష్టాంగపడిన తీరుకు సమస్తులు

## వి ఆర్ హైస్కూల్ పునః ప్రారంభ

# పనులను పరిశీలించిన మంత్రి నారాయణ

ఈనెల 10వ తేదీ కల్లా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశం

పనుల్లో వేగం పెంచిన ఎన్.సి.సి సిబ్బందిని అభినందించిన మంత్రి

ప్లే గ్రౌండ్, డిజిటల్ క్లాస్ రూమ్స్, స్కూల్ లో వసతులు క్షుణ్ణంగా పరిశీలన



నెల్లూరు : నెల్లూరు వీఆర్ హై స్కూల్ లో జరుగుతున్న పునఃప్రారంభ పనులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. హైస్కూల్లోని ప్రతి తరగతి గదికి వెళ్లి జరుగుతున్న పనులపై ఆరా తీశారు. క్లాస్ రూమ్ లో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ లను పరిశీలించారు. ఇంకా చేపట్టాల్సిన పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 10 వ తేదీకల్లా పనులు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. ప్లే గ్రౌండ్ ఎక్విప్ మెంట్ పై పలు సూచనలు చేశారు. వీ ఆర్ హై స్కూల్ పనుల్లో వేగం పెంచిన ఎన్ సీ సీ సిబ్బందిని మంత్రి నారాయణ అభినందించారు. డిజిటల్ విద్యకు సంబంధించిన పరికరాలు, పుర్నిచర్, తదితర అంశాలపై ఎన్సీసీ సిబ్బందిని అడిగి తెలుసుకుని ఇంకా ఏమేమి కావాలో అన్ని త్వరితగతన ఏర్పాటు చేయాలని సూచించారు.



## కనీస సమాచారం ఇవ్వకుండా

# నివశించే ముందు తొలగించడం ఎలా

పరిటాలశ్రీరామ్‌కు వినతిపత్రం అందజేసిన టీడీపీ



ధర్మవరం, : పట్టణంలో అభివృద్ధి పేరుతో గత 15 రోజులుగా మున్సిపాలిటీ అధికారులు వ్యాపార సముదాయాల ఎదుటివారు మురికికాలువల క్లీనింగ్ పేరుతో కట్టడాలను బెదిరించి తొలగిస్తున్నారని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆదివారం కూడా పట్టణంలోని 24వ వార్డు జోగోనికుంటలో ఇళ్లముందు ఉన్న అరుగులు, మెటికలను మున్సిపల్ అధికారులు తొలగించారు. అయితే ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా తొలగిస్తారంటూ స్థానికులు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేషుధాకర్, నాయకులు మాధవరెడ్డి, బీమనేని ప్రసాద్నాయుడులు అక్కడికి చేరుకుని సానికులతో కలిసి జరుగుతున్న పనులు అడ్డుకుని నిలిపివేయించారు. ఈ సందర్భంగా టీడీపీనాయకులు, స్థానికులు మాట్లాడుతూ... వార్డులో అసలే 10నుంచి 15 అడుగులు మాత్రమే ఉన్నాయని, ఉన్నఫలంగా ఎక్సవేటర్‌ను తీసుకుని వచ్చి ఇళ్లకు ముందు తొలగిస్తే ఎలా అని ప్రశ్నించారు. అసలే ఇరుకు సందులు ఇక్కడ ద్విచక్రవాహనాలు వెళ్లడానికే ఇబ్బంది ఇలాంటి వీధులలో ఎక్సవేటర్‌ను తీసుకొచ్చి ఇష్టానుసారం తొలగిస్తే నష్టపోయేది మేమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ కూలీలతో పనులు చేయిస్తే మాకు పెద్దగా నష్టం ఉండదన్నారు. పైగా ఉన్నఫలంగా అరుగులు, మెటికలు తొలగిస్తే అవి తిరిగి నిర్మించుకోవాలంటే రూ.50వేల దాకా ఖర్చవుతుందన్నారు. ముందుగా మాకు చెప్పితే తామే కాలువపై ఉన్న బండలను, మెటికలను తొలగించి మున్సిపాలిటి అదికారులకు సహకరిస్తామన్నారు. అంతవరకు గుంతలను అలాగే ఉంచితే చిన్నారులు, వృద్దులు పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందనివారు వాపోయారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు పరిటాలశ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లగా సోమవారం వ్యాపారస్థులతో కలిసి సమస్యను పరిష్కరించేలా ముందుకువెళ్లామని ఆయన తెలిపారు.



# మహిళా సాధికారతే మా ప్రభుత్వ లక్ష్యం

నెల్లూరులో రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడి

మైపాడు సెంటర్లో 200 షాపులు

బ్యాంకుల ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరు చేయిస్తాం

సొంత నిధుల ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తా

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా చూడాలనదే నా లక్ష్యం

మంత్రి నారాయణ ప్రకటనతో కృతజ్ఞతలు తెలిపిన మెప్మా మహిళలు



నెల్లూరు : మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని.. అందుకు అనుగుణంగా ప్రభుత్వం వారికీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. తన క్యాంపు కార్యాలయంలో మెప్మా మహిళలతో అయన సమీక్ష సమావేశం నిర్వహించారు.. స్మార్ట్ సిటీగా ఉన్న నెల్లూరులోని మైపాడు సెంటర్లో 200 షాపులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.. బ్యాంకు ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరు చేయిస్తామన్నారు.. అయితే ప్రతి మహిళకు తన వంతు కూడా ఒక లక్ష రూపాయలు సాయం చేస్తానని మంత్రి మంత్రి నారాయణ ప్రకటించారు.. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఈ షాపులు కేటాయిస్తున్నట్లు చెప్పారు.. ప్రతి ఇంటి నుంచి ఓ మహిళను పారిశ్రామికవేత్తగా చేయాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన వెల్లడించారు.. 20 రోజుల్లో స్మార్ట్ సిటీని సీఎం గారు ప్రారంభిస్తారని తెలిపారు.. తమ వ్యాపార అభివృద్ధికి రెండు కోట్ల సొంత నిధులు ప్రకటించిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ లీలా రాణి,మెప్మా అధికారులు పాల్గొన్నారు..

# అప్పుల బాధతో ఆటో డ్రైవర్ సూసైడ్...



కామారెడ్డ్ : కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలో అప్పుల బాధతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆటో జేఏసీ నాయకుల వివరాల ప్రకారం... జి.నర్సింలు (45) అనే ఆటో డ్రైవర్ రోజువారిగా ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలలో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోలకు గిరాకీ లేకపోవడంతో అప్పులు తీర్చలేక, ఆటో ఫైనాన్స్ డబ్బులు కట్టలేక, కుటుంబం నడపలేక, కుటుంబసభ్యుల జీవన పోషణ భారంతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఆటో జేఏసీ జిల్లా అధ్యక్షుడు బోదాసు నరసింహులు తెలిపారు. ఇప్పటికే ఎంతోమంది ఆటో డ్రైవర్లు డబ్బులు కట్టలేక అప్పుల పాలయ్యారని, ఎంతోమంది ఆటో డ్రైవర్లు చనిపోయినా కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవడం లేదని, ఆటో డ్రైవర్ల బతుకులు కుమిలిపోతున్నాయని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి దయతలిచి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని అన్నారు. మృతుడు నరసింహులు భార్య వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రేషన్ పంపిణీ పై ఒక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సంచలన ప్రకటన

పాత విధానంలో రేషన్ పంపిణీని

ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

గత ఐదేళ్లలో ఇంటివద్దకే రేషన్ అంటూ 1600

కోట్ల దోపిడీకి తెర లేపారు

ఇక నుంచి నెలలో 15 రోజులపాటు

2 పూటలా రేషన్ పంపిణీ ఉంటుంది

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన

చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే




అనంతపురం అర్బన్ : రేషన్ పంపిణీపై ఇక నుంచి ఒక గట్టి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటించారు. ఇవాళ అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో పాత పద్ధతిలో రేషన్ పంపిణీని ఆయన ప్రారంభించారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న 91వ రేషన్ దుకాణం, అలాగే హమాలీ కాలనీలోని 96వ రేషన్ దుకాణం, నాయక్ నగర్లోని 38వ రేషన్ దుకాణాలను ప్రారంభించి ప్రజలకు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, పౌరసరఫరాల శాఖ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొందరు వృద్ధులకు నేరుగా ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే రేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఇదేళ్లలో వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఇందులో రేషన్ పంపిణీ కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఇంటి వద్దకే రేషన్ అంటూ ఎండియూ వాహనాలను తీసుకొచ్చి 1600 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఈ ప్రజా సొమ్మును పక్కదారి పట్టిస్తూ ఎక్కడా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయకుండా ప్రజలను అవస్థలకు గురిచేశారన్నారు. అంతే కాకుండా ఎప్పుడు రేషన్ వస్తుందో తెలియక చాలామంది పనులు మానుకొని ఇంటి వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలా రేషన్ పంపిణీ చేయకుండా పెద్ద ఎత్తున బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్న వైనాన్ని కూడా కూటమి ప్రభుత్వం వచ్చాక బయటపెట్టిందన్నారు. ఈ విధానంలో మార్పు రావాలని అక్రమ బియ్యం ఎగుమతులకు చెక్ పెట్టడమే కాకుండా పాత విధానంలో రేషన్ విధానాన్ని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇకనుంచి నెలలో 15 రోజులు పాటు రెండు పూటలా రేషన్ పంపిణీ ఉంటుందన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్ద రేషన్ ఇస్తామన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడైనా రేషన్ పంపిణీ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పదేపదే తిప్పుకున్నా లేదంటే తూకాల్లో మోసాలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. బియ్యం అక్రమ రవాణా ఉన్నట్లు తెలితే అక్కడ డీలర్

# జూనియర్ కళాశాలగా నసనకోట 'ఎంజేపీ'

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హామీ

బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

బీసీల ద్రోహి జగన్... బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యే పరిటాల సునీతపై మంత్రి సవిత ప్రశంసలు

10 ఎకరాల స్థలంతో పాటు ఏసీలు, ఫ్యాన్లు అందజేశారని

కొనియాడిన మంత్రి సవిత





రాప్తాడు/అనంతపురం : రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం నసనకోట ఎంజేపీ బాలికల స్కూల్ ను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. రాప్తాడులో ఎంజేపీ స్కూల్ ను ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత ఆదివారం సందర్శించారు. తరగతి గదులను, విశ్రాంతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ ను, బాత్రూమ్ లను, మరుగుదొడ్లను పరిశీలించారు. పది ఎకరాల సువిశాల ప్రాంగణంలో మౌలిక వసతులతో కూడిన ఎంజేపీ స్కూల్ నిర్మించడంపై మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా రామగిరి మండలం నసనకోటలోని ఎంజేపీ బాలిక స్కూల్ ను పది ఎకరాల్లో నిర్మించామన్నారు. ఈ స్కూల్ నిర్మాణానికి దివంగత నాయకుడు పరిటాల రవి పేరున ఆయన సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత పది ఎకరాలు అందజేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు.

### జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా నసనకోట ఎంజేపీ బాలికల స్కూల్ ను నిర్మించారని మంత్రి సవిత తెలిపారు. ఇంటర్ విద్యకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కూడా ఉండడంతో, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నసనకోట ఎంజేపీ బాలికల స్కూల్ ను జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులంతా ఇంటర్ విద్య కూడా ఇక్కడే పూర్తిచేసేలా చర్యలు



తీసుకుంటామన్నారు.

### బీసీల ద్రోహి జగన్... బీసీల పక్షపాతి చంద్రబాబు

రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలలన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పాటయ్యాయన్నారు. 2014-19 మధ్య అప్పటి తమ ప్రభుత్వం కొత్త గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడంతో, వాటికి శాశ్వత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన జగన్... అప్పటికే 70 %-% 80 శాతం మేర పూర్తయిన శ్రీకాకుళం, మడకశిర, పులివెందుల...ఇలా పలు చోట్ల ఎంజేపీ స్కూళ్ల భవన నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. రంగుల పిచ్చి ఉన్న జగన్ రెడ్డి...తనకు అనుకూలమైన రంగులు వేసి, గురుకుల భవనాలు పూర్తి చేసుంటే ఎంతో బాగుండేదని, బీసీ బిడ్డల విద్యకు ఎంతో ఉపయోగపడేదని అన్నారు. కాని, జగన్ అవేవీ పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి రాగానే, సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు. బీసీల ద్రోహి జగన్ అయితే, బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు అని మంత్రి సవిత తెలిపారు.

### ఎమ్మెల్యే సునీతపై మంత్రి సవిత ప్రశంసలు...

రాప్తాడులో బీసీ బిడ్డల విద్య కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతను మంత్రి సవిత ప్రశంసించారు. తన భర్త, దివంగత పరిటాల రవి పేరు మీద ఎంజేపీ బాలికల స్కూల్ నిర్మాణానికి పది ఎకరాలు అందజేశారన్నారు. కేవలం స్థలం మాత్రమే ఇవ్వడం కాకుండా, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సొంత నిధులతో తరగతి గదుల్లో ఏసీలు, ఫ్యాన్లు సైతం ఏర్పాటు చేశారని మంత్రి సవిత కొనియాడారు. అంతకుముందు ఎంజేపీ స్కూల్ ను పరిశీలించడానికి వచ్చిన మంత్రి సవితకు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు విద్యార్థినులు, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ స్కూల్ ఉపాధ్యాయ

# గత వైసిపి ప్రభుత్వ హాయంలో పేదల బియ్యాన్ని కూడా పెద్దఎత్తున స్మగ్లింగ్ చేసింది

పేదల బియ్యం అక్రమాలను

అరికట్టేందుకే ప్రభుత్వం కఠిన చర్యలు

పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ

చేయపోతే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తాం

కూటమి ప్రభుత్వంలో డీలర్ల ద్వారా నేరుగా పేదలకే

నిత్యావసర సరుకులు పంపిణీకి

ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ

మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిచే చౌక ధాన్యపు

షాపు ద్వారా పేదలకు బియ్యం పంపిణీ

వృద్ధుల ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి సరుకులు

అందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర



పుట్టపర్తి : గత వైసిపి ప్రభుత్వంలో పేదల బియ్యాన్ని కూడా మగ్లింగ్ చేసి వైసిపి పెద్దలు సొమ్ము చేసుకున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజవర్గం కొత్త చెరువు మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ చౌక ధాన్యపు ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. అనంతరం వృద్ధుల ఇంటికి వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేశారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పూల వర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా కొత్త చెరువు ,పుట్టపర్తి ,బుక్క పట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధాన్యపు షాపుల డీలర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం సైతం పక్కదారి పట్టించారని మండిపడ్డారు. పేదల బియ్యం అక్రమాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని చెప్పారు. పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయని డీలర్ల లైసెన్స్ రద్దు చేస్థామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో డీలర్ల ద్వారా ప్రజలకు సరుకులు పంపిణీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. పేదల కడుపు నిండా మూడు పూటలా అన్నం తింటున్నారు అంటే టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావే ముఖ్య అధ్యుడు అన్నారు. టిడిపిని ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలు జీవితాంతం తెలుగుదేశం పార్టీని గుర్తు పెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,వైసిపి ప్రభుత్వంలో పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కూడా వివిధ మార్గాల్లో స్మగ్లింగ్ చేసి ప్రజల సొమ్ము దోచుకున్నారని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన రూ.2 లకే కిలో బియ్యం ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నెలలో 15 రోజులు ప్రభుత్వ చౌక ధాన్యపు డీలర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధుల ,వికలాంగులకు స్వయంగా ఇంటి వద్దకు నిత్యావసర సరకులు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు ,స్థానిక

# పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయండి .

### రేషన్ బియ్యం పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ



పెనుకొండ : పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా విమర్శలకు తావు లేకుండా అందించాలని మంత్రి సవితమ్మ రేషన్ డీలర్లకు తెలిపారు. పెనుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద 2 నూతన రేషన్ డీలర్ షాపులను మంత్రి సవితమ్మ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎండియు వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వానికి ఎంతో నష్టం కలిగించారని యం డి యు వాహనాలు ఇంటికి పోకుండా వీధిలో ఒక చోట ఇవ్వడం జరిగిందని, వాహనం ఎప్పుడొస్తుందో తెలియక కార్డుదారులు ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తమకు వీలైన సమయంలో ఏ స్టోర్ వద్ద అయినా 1 తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంత్రం నాలుగు%ు% గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులు సులువుగా సరైన తూకం తో తీసుకోవచ్చు అన్నారు .అదేవిధంగా 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు వికలాంగులకు ఎటువంటి ఆటంకం కలవకుండా వారింటి వద్దకే డీలర్ల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఒక్కో ఎండీయూ ఆపరేటర్ కు 21,000 జీతాలు చెల్లించే వారిని దీనివల్ల ప్రభుత్వంపై ఏడాదికి రాష్ట్ర వ్యాప్తంగా 233 కోట్ల భారం పడిందని ప్రజాధనం వృధా అయ్యిందని మంత్రి సవితమ్మ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అనందరావు ఎమ్మార్వో శ్రీధర్ ఇతర అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా నిర్ణీత సమయాలలో

# రెషన్ సరఫరా సక్రమంగా జరగాలి

సరైన కొలతలతో సరకులు అందించాలి

బాలికలను ఉన్నత చదువులు చదివించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి.. కార్డుదారుల ఇంటిలో భోజనం చేసిన జిల్లా కలెక్టర్





అనంతపురం, **జూన్ 01 ,నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా నిర్ణీత సమయాలలో రేషన్ సరఫరా సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా రేషన్ సరఫరా పునః ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చౌక దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సరైన కొలతలతో ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా సరకులు అందించాలన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం8.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు,సాయంత్రం 4.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు రేషన్ షాపులలో కార్డుదారులకు సరుకులు అందించాలన్నారు.ఈ సందర్భంగా బియ్యం బాగుందా, ఎంత తూకం ఉంటుంది, ఇక్కడి నుంచి ఇంటికి ఎలా తీసుకువెళతారు, అంటూ పలు వివరాలు కార్డుదారులతో ఆరా తీశారు. అనంతరం గ్రామంలో పలువురు కార్డుదారుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందించిన బియ్యం నాణ్యతగా ఉందా, అందరూ వాడుకుంటున్నారా, అన్నం బాగా అవుతోందా, వారి వారి కుటుంబ సభ్యుల గురించి, ఇతర అంశాల గురించి జిల్లా కలెక్టర్ వారితో అడిగి తెలుసుకున్నారు. కార్డుదారులు ఉమ నాగరాజు, చిట్టెమ్మ, డి.రామాంజనేయులు ఇంటికి వెళ్లి ఆ ఇంటిలోని సభ్యులతో బియ్యం ఎన్ని కేజీలు తీసుకున్నారు, డబ్బులు ఏమైనా చెల్లించారా? చక్కెర తీసుకున్నారా అని ఆరా తీశారు.

## కార్డుదారురాలు ఇంటిలో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ :

ఈ సందర్భంగా గ్రామంలోని కార్డుదారురాలు చిట్టెమ్మ ఇంటికి వెళ్లి రేషన్ బియ్యంతో చేసిన అన్నాన్ని ఆర్డిఓ, చిట్టెమ్మ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ రుచి చూశారు. అప్పుడు అక్కడ ఉన్న మల్లేష్ కుమార్తె ఆర్.దీక్షను ఎంతవరకు చదివావు అని అడిగారు. 10 వ తరగతి వరకు చదివానని, ప్రస్తుతం చదవట్లేదని తెలిపింది. చదువు కొనసాగించాలని ఉందా? అని కలెక్టర్ అడిగినప్పుడు అవునని ఆ అమ్మాయి సమాధానం ఇచ్చింది. తాను ఎస్ఎస్సి ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అయి మరలా సప్లిమెంట్ రాశానని కలెక్టర్ కి తెలిపింది. అనంతరం కలెక్టర్ అక్కడే ఉన్న వీఆర్వో రామకృష్ణ, తహసీల్దార్ లకు పదో తరగతి పాస్ అయిన తర్వాత ఆ అమ్మాయి తల్లిదండ్రులతో మాట్లాడి ఇంటర్ లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ అమ్మాయి చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడకుండా అనంత ఆణిముత్యాల పథకం ద్వారా చదివిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాలికల చదువులను మధ్యలోనే ఆపకుండా ప్రభుత్వ కళాశాలలో చదివించాలని సూచించారు. గొట్కూరు అనిత ఐదు వరకు చదివానని, కూడేరులోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఆరో తరగతిలో సీట్ కావాలని జిల్లా కలెక్టర్ ను కోరింది. తుమ్మల యోగాశ్రీ కురుగుంట కళాశాలలో ఇంటర్ లో సీట్ కావాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ ఇచ్చింది. పలువురు ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందించి పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, తహసిల్దార్ మహబూబ్ బాషా తో పాటు కూడేరు,ఆత్మకూరు మండలాల సిఎస్డిటి లక్ష్మీదేవి ,తదితరులు పాల్గొన్నారు

# కూటమి వచ్చాకే రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్ పడింది

రేషన్ బియ్యం ప్రతి పేదవాడికి కచ్చితంగా అందాల్సిందే

ఎక్కడ తప్పు జరిగినా చర్యలు

తప్పవన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

నసనకోట, మేడాపురం పంచాయతీలలో పాత విధానంలో రేషన్ పంపిణీ ప్రారంభం

ఈ-పాస్ మిషన్లతో అవినీతికి అడ్డుకట్ట వేశామన్న సునీత





రాప్తాడు : కూటమి ప్రభుత్వం వచ్చాకే.. రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్ పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోటలో మరియు చెన్నేకొత్తపల్లి మండలం, మేడాపురంలో ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన పాత విధానంలో రేషన్ పంపిణీని ప్రారంభించారు. పేదలకు ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా రేషన్ అందజేశారు. అనంతరం 65ఏళ్లు పైబడిన వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందించారు. ఈకార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో వాహనాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నామని చెప్పి పెద్ద దోపిడీకి తెర లేపారన్నారు. దీని వలన ఇంటి వద్ద రేషన్ అందకపోతే.. చాలా మంది ప్రతి నెల రేషన్ తీసుకోలేకపోయారన్నారు. చాలా మంది కూలి పనులకు కూడా వెళ్లకుండా రేషన్ కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదన్నారు. పైగా రేషన్ సరఫరా చేయకుండా దానిని పెద్ద ఎత్తున పక్కదారి పట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయిలో సమీక్ష చేసి పాత విధానంలో రేషన్ పంపిణీ చేసేలా మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఏదైనా కొత్త విధానం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కానీ.. ఇబ్బందులు తీసుకురాకూడదన్నారు. గతంలో తాను పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ-పాస్ మిషన్లు తీసుకొచ్చామన్నారు. దీనిని అర్థం చేసుకునేందుకు ప్రజలకు కొంత ఇబ్బంది పడినా.. అవినీతి లేకుండా రేషన్ క్రమం తప్పకుండా అందించేందుకుఈ విధానం ఎంతగానో ఉపయోపడిందన్నారు. నేటికీ అదే విధానంలో రేషన్ పంపిణీ జరుగుతోందన్నారు. ఇక నుంచి నెలకు మొదటి 15 రోజులు ఉదయం, సాయంత్రం వేళల్లో సరుకులు పంపిణీ చేస్తారన్నారు. వికలాంగులు, వృద్ధులకు నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ అందిస్తారన్నారు. డీలర్లు ఎక్కడా చిన్న తప్పిదానికి కూడా అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రజలకు తూకాల్లో తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇది పేద ప్రజల కోసం తీసుకొచ్చిన విధానమని.. ఎక్కడా ఇబ్బందులు కలిగించవద్దని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# గత పాలనలో వైసిపి పెద్దలకే రేషన్ బియ్యం

కూటమి ప్రభుత్వం లో నేరుగా పేదలకు నిత్యావసర సరుకులు

ఇకపై డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ

ఇంటింటికి సరుకులు పంపిణీ పేరుతో వైసిపి ప్రభుత్వంలో వాహనాలు పెట్టీ దోచేశారు.

రేషన్ బియ్యం పంపిణీ లో అక్రమాలకు పాల్పడితే డీలర్లపై చర్యలే

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



ఓడి చెరువు : గత వైసిపి పాలనలో పేదల బియ్యం వైసిపి పెద్దలకే చేరాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వైసీపీ ప్రభుత్వంలో వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పక్కదారి పట్టించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిచెరువు ,అమడ గూరు మండలాల్లో ప్రభుత్వ చౌక ధాన్యపు కేంద్రాల ద్వారా ఆదివారం పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో పేదలకు నేరుగా నిత్యవసర సరుకులు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇకపై డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు. ఇంటింటికి సరుకుల పేరుతో గత వైసిపి ప్రభుత్వం లో వాహనాలు ఏర్పాటు చేసి పేదల బియ్యాన్ని పూర్తిగా దోచేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు తావు లేదని పేర్కొన్నారు. పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయని డీలర్ల పై చర్యలు తీసుకుంటామని అలాంటి డీలర్ల లైసెన్సు రద్దు చేస్తామని మాజీమంత్రి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు .కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓడి చెరువు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర ,మాజీ జడ్పిటిసి పీట్టా ఓబుల్ రెడ్డి , బుక్కపట్నం మండల ప్రధాన కార్యదర్శి కటారు గంగాధర్ ,టీడీపీ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, అంజినప్ప, నిజాం ,జౌళి బాబా,డీలర్లు ఓబుల్ రెడ్డి, రాజారెడ్డి ,కిష్టప్ప ,జాకీర్ ,గంగాధర్ ,సోము ,లక్ష్మీనారాయణ రెడ్డి, ఆమడ గూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పట్టణ ఉపాధి కల్పన డైరెక్టర్ కాలే నాయక్, కృష్ణమూర్తి , రాజారెడ్డి ,నాగేంద్ర రెడ్డి ,భాస్కర్ , రామచంద్ర ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తాలింపు నుంచి తండూరి దాకా...

"తాలితం భృష్టకం స్విన్నం శుష్కం

బహురసం స్మృతమ్

తాందూరం వంటితం చైవం శూల్యం చ పుటపాకస్య .."

పాకశాస్త్ర గ్రంథాల్లో వంటకాలకు తాలితం, భృష్టకం, స్విన్నం, శుష్కం, బహురసం, తందూరు, వంటితం, శూల్యం, పుటపాకం ఇలా అనేక పద్ధతులున్నాయి. ఇప్పుడు వాటి పేర్లను ఒకసారి గుర్తుచేసుకుందాం. తాలితం (ఫ్రైయింగ్): ఇది మూడు రకాలుగా ఉంటుంది: షాలో ఫ్రై: కొద్దిగా నూనె వేసి తాలింపు గింజలు వేగించటం. ఆరోగ్యానికి మేలు చేస్తుంది. డీప్ ఫ్రై: సమోసాలు, వడలు, పూరీల్లాంటివి ఎక్కువ నూనెలో వేగించటం. దీనివలన ఫ్రీరాడికల్స్, ఫ్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఆ వంటకంలో చేరతాయి. ఆరోగ్యానికి హాని. పాన్ ఫ్రై: అట్లు, దోసెలు వంటివి పెనం మీద కొద్దిగా నూనె వేసి కాల్చడం. నూనె పరిమితంగా వాడితే ఆరోగ్యకరం. భృష్టకం (డ్రై రోస్టింగ్): నెయ్యి/నూనె లేకుండా భాండీలో వేగించటం భృష్టకం.

## ఇది రెండు రకాలు:

డ్రై రోస్టింగ్: నూనె లేకుండా వేరుశనగలు, జీలకర్ర లాంటి గింజల్ని లేదా అధాన్యాన్ని భాండీలో వేగించటం. టోస్టింగ్: బ్రెడ్, ఉల్లిపాయ ముక్కల్లాంటివి కొద్దిగా కాల్చడం. ఇది తేలికగా అరిగేలా చేస్తుంది. స్విన్నం (బాయిలింగ్/స్టీమింగ్): తగినన్ని నీళ్లు పోసి తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండటం స్విన్నం. ఉదా: గంజివార్చిన అన్నం. ఇది ఆహారాన్ని అరిగేలా చేస్తుంది. స్టీమింగ్: ఇడ్లీ, కుడుముల వంటివి నీటి ఆవిరితో వండటం. పోషకాలు పదిలంగా ఉంటాయి శుష్కం (స్టిర్ ఫ్రైయింగ్): చాలా కొద్దిగా నూనె వేసి, తరిగిన కూరగాయలు వేసి మూతపెట్టి సన్నమంట మీద ఉమ్మగిలపెట్టడం. ఆరోగ్యకరమైన విధానం ఇది. బహురసం (సిమ్మరింగ్): ఎక్కువ నీళ్లలో ఎక్కువ కూరగాయముక్కలు లేదా మాంసం వేసి ఉడికించిన పులుసు లాంటివి! ఇది ఆరోగ్యకర విధానం. పాలలో బియ్యం వేసి పరమాన్నం కాయటాన్ని 'పోచింగ్' అంటారు. కూరగాయల ముక్కల్లో చింతపండు రసం పోసి పులుసుకూర ఉడికించటాన్ని 'స్ట్యూయింగ్' అంటారు. తందూరం: ఈ పేరు పర్షియన్ మూలాల్లోంచి వచ్చిందని చెప్తారు. కానీ, సంస్కృతంలో తండకః అంటే, తులసి కోటలాంటి చిన్న స్తంభాకృతి అని! ఈ ఆకారంలోని పొయ్యిలో మంట మీద నాన్, రోటీలను కాల్చే విధానాన్ని తందూరం అని పిలిచి ఉండవచ్చు. ఈ పద్ధతిలో వండినవి తేలికగా అరుగుతాయి. వంటితం (బ్రైజింగ్): కొద్దిగా నూనె వేసి సన్నసెగన బెండకాయ వేపుడు, చేమదుంపల వేపుడు లాంటివి వేగించే ప్రక్రియ. శూల్యం (బార్బెక్యూ): శూలానికి లేదా కడ్డీకి మాంసం ముక్కల్ని గుచ్చి మంట మీద కాల్చటం. ఇది బార్బెక్యూ వంట పద్ధతి. ఆదిమ మానవుడు అనుసరించిన విధానం ఇది! మాంసం తేలికగా అరుగుతుంది. దీన్ని బిబిక్యూ అని, బాబీ అని ముద్దుగా పిలుస్తున్నారిప్పుడు. పుటపాకం (పిట్ బార్బెక్యూ): భూమిలో గుంట తీసి వంటపదార్థాలను కాల్చే విధానం పిత్తలకుండు పద్ధతి. ఇన్ని పద్ధతులున్న సంస్కృతిలో ఈ వంటకాలన్నింటికీ తగిన పేర్లు ఉన్నాయి. ఈ పదాలు తిరిగి మన వంటింట్లోకి రావాలంటే వాటి గురించిన అవగాహన అవసరం. డీప్ ఫ్రై, గ్రిల్లింగ్, బేకింగ్ అన్నవే కాదు, తాలితం, స్విన్నం, భృష్టకం కూడా మన ఆహార కథను చెబుతున్నాయి!



- డా. జి వి పూర్ణచందు, 94401 72642

### ఆలూ టిక్కా పిజ్జా

కావలసిన పదార్థాలు: ఆలూ (ఉడికించి, మెత్తగా చేసింది)- రెండు, మొక్కజొన్న పిండి - పావు స్పూను, మిరియాల పొడి - పావు స్పూను, చిల్లీ ఫ్లేక్స్ - స్పూను, పిజ్జా సాస్- రెండు స్పూన్లు, ఉల్లి, టమాటా - అర కప్పు, క్యాప్సికమ్ - అర కప్పు, స్వీట్ కార్న్ - పావు కప్పు, ఛీజ్ - స్పూను, ఉప్పు, నూనె - తగినంత. తయారుచేసే విధానం: ఓ పెద్ద గిన్నెలో ఆలూ, మొక్కజొన్న పిండి, అర స్పూను చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి వేసి అన్నీ బాగా కలపాలి. చేతులకి కాస్త నూనె పూసుకుని మెత్తగా చేసిన ఆలూను ముద్దలుగా చేసుకుని అరచేయి అంత సైజ్‌లో చిన్న రొట్టెలా వత్తుకోవాలి. ఈ రొట్టెలన్నింటినీ నూనెలో అటూఇటూ దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక్కోదాని మీద పిజ్జా సాస్‌ను పూసి, ఉల్లి, క్యాప్సికమ్, టమాటా, స్వీట్‌కార్న్, చిల్లీ ఫ్లేక్స్ వేసి పెనం మీద రెండు నిమిషాలపాటు వేడిచేస్తే ఆలూ టిక్కా పిజ్జా రెడీ. కావలసిన పదార్థాలు: కీరా - ఒకటి, కరివేపాకు - ఎనిమిది ఆకులు, పుదీనా - ఎనిమిది ఆకులు, పచ్చి లేదా ఎండు ఉసిరి- ఒకటి, రాతి ఉప్పు- కొంచెం, నీళ్లు - గ్లాసు, జీలకర్ర - పావు స్పూను. తయారుచేసే విధానం: కీరాను ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఈ ముక్కలతో పాటు అన్ని పదార్థాలను కలిపి స్మూతీ చేసుకోవాలి. గ్లాసు నీళ్లను జతచేసి మిక్సీలో వేసి, వడగడితే కీరా- కరివేపాకు జ్యూస్ సిద్ధం. మండే ఎండలలో చక్కని ఉపశమనం ఇది.

# జిలేబీ పేరులో ట్విస్ట్..

జలేబీలు - ఇమ్మర్తులు



కితాబ్ అల్ - తబిఖ్ (10వ శతాబ్ది), నియామత్ - నామా (13వ శతాబ్ది) వంటి గ్రంథాల్లో 'జలాబియా' అనే మిఠాయి ప్రస్తావన ఉంది. ఈ వంటకాన్ని గోధుమ పిండి, కోడిగుడ్లు, పాలు కలిపిన పిండితో పునుగులు వేగించి పంచదార పాకంలో ముంచి తయారు చేసేవారు. ఈ జలాబియా మనదేశానికి వచ్చేసరికే దక్షిణాదిలో ఇమ్మర్తి అనే వంటకం ఉంది! ఇమ్మర్తిని రెండు రకాలుగా చేసేవారు. దూదిలా రుబ్బిన మినప్పిండిని జంతికల మాదిరిగా వత్తి నూనెలో వేగించి, పాకంలో ముంచిన ఇమ్మర్తులు ఒకరకం కాగా, గోధుమపిండి, పెరుగు, నెయ్యి కలిపి జంతికలు వండి పాకంలో ముంచిన ఇమ్మర్తులు మరోరకం. ఆయుర్వేద గ్రంథాలు ఈ ఇమ్మర్తిని కుండలిని అని పేర్కొన్నాయి. జలాబియా ప్రాచుర్యంలోకి రావటంతో గోధుమపిండితో చేసిన ఇమ్మర్తిని 'జలేబీ' అని భారతీయులు పిల్చుకున్నారు. నిజానికి పర్షియన్ల జలాబియాకీ, భారతీయ జలేబీకీ తయారీలో గానీ, రంగు, రుచి, వాసన, ఆకారంలో గానీ అసలు పోలికే లేదు. అయినా, ఆహార చరిత్రకారులు జలేబీ పర్షియన్ల నుండే వచ్చిందని రాశారు. పేరు మాత్రమే స్వీకరించారు గానీ వంటకం మూలాలు పూర్తిగా భారతీయమైనవే! ఈ జలేబీ తెలుగువాళ్ల నోట జిలేబీగా మారింది. మహమ్మదీయుల పాలనలో మన భక్ష్యాలకు ప్రభువుల పేర్లు పెట్టడం పరిపాటిగా ఉండేది. మినప్పిండితో చేసిన ఇమ్మర్తిని తెలుగువాళ్లు జహంగీరు పేరుతో 'జాంగరీ' అన్నారు. ఉత్తరాదివాళ్లు జాంగరీని 'ఉరద్ కీ జలేబీ' అనే పిలుస్తారు నేటికీ! అక్బర్ పాదుషా పేరుతో ఏర్పడిన 'బాదుషా' కూడా అలాంటిదే! 1856 - 62లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ చార్లెస్ కానింగ్ భార్య పేరుతో బెంగాలీలు ఒక స్వీటుకి 'లేడీకెనీ' అనే పేరు పెట్టారు. అందువల్ల, ఇమ్మర్తి / కుండలిని వంటకాన్ని 'జలేబీ'గా పిలవడంలో ఆశ్చర్యం లేదు. జిలేబీ పిండిని తయారు చేసేటప్పుడు గోధుమపిండిలో సగం పుల్లపెరుగు, పెరుగులో సగం నెయ్యి కలిపి బాగా నానబెడతారు. పెరుగులోని మంచి బ్యాక్టీరియా వలన ఇది ప్రోబయాటిక్‌గా మారుతుంది. అయితే, వేడి నూనెలో వేయించేసరికి ఈ బ్యాక్టీరియా నశించినా, పెరుగువల్ల వచ్చే క్యాల్షియంలాంటి పోషకాలు మాత్రం జిలేబీలో మిగిలిపోతాయి. జిలేబీని పెరుగుతో తింటే కోల్పోయిన ప్రోబయాటిక్ గుణాలు సంపూర్ణంగా అందు తాయి. అమీబియాసిస్, అతిసారం, కలరా, అసిడిటీ వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. జిలేబీని ఉత్తరాది ప్రజలు ఉదయాన్నే పెరుగుతో తినడం శాస్త్రీయమే! జిలేబీని నూనెలో వేగించేటప్పుడు పెరుగులోని అమైనో యాసిడ్లు, గోధుమ పిండిలోని చక్కెర పదార్థాలు పరస్పరం రసాయన చర్య (మైలార్డ్ రియాక్షన్)కు లోనై జిలేబీ కాషాయ రంగులోకి మారుతుంది, కర కరగా అవుతాయి. వేడి పాకంలో ముంచిన తరువాత కూడా ఈ రియాక్షన్ కొనసాగుతుంది. అందుకే, జిలేబీని తగినంత రంగు రాగానే తీసేయాలి. మరీ నల్లగా మాడితే ఎక్రిలమైడ్ అనే హానికర రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఉత్తరాదిలో నల్లగా మాడిన జిలేబీని 'కాలా జిలేబీ' అంటారు. ఇది హానికరమైన వంటకమే! ఆయుర్వేద గ్రంథాల్లో జిలేబీ గురించి ఇలా ఉంది - "ఏషా కుండలినీ నామ్నా పుష్టికాంతి బలప్రదా ధాతువృద్ధి కరీ వృష్యా రుచ్యా చక్షి ప్రతర్పణి" అని. జిలేబీ శరీరానికి పుష్టినిస్తుంది, కాంతిమంతం చేస్తుంది. బలం ఇస్తుంది. ధాతువుల్ని (టిష్యూలను) పెంచుతుంది, రుచిని కలిగిస్తుంది. తర్పణి అంటే కొంచెం తింటే చాలు, సంతృప్తి కలుగుతుంది. సాధారణంగా చక్కెర లేదా బెల్లంతో తీగ పాకం తయారు చేస్తారు. బెల్లం పాకం కొంత మెరుగైనది. ఈ పాకంలో ఏలకుల పొడి, పచ్చకర్పూరం కలిపితే రుచికరంగా ఉంటుంది. రంగురసాయనాలు కలపొద్దు. మైదా కన్నా గోధుమపిండి, మొక్కజొన్న పిండి, రాగిపిండి, పండ్ల గుజ్జు కలిపి తయారు చేసిన జిలేబీలు ఆరోగ్యకరమైనవి! జిలేబీలు తిన్నాక వేడి నీళ్లు తాగితే తేలికగా అరుగుతుంది. ఇమ్మర్తి, జిలేబీగా పేరు, రూపం మారినా, రుచి మాత్రం మన వారసత్వ సంపదకు మధురమైన గుర్తుగా నిలిచిపోయింది. తీపి అనుభూతిని అందించడమే కాదు, శరీరానికి పుష్టిప్రదమైనవి ఈ జిలేబీలు!

**- డా. జి వి పూర్ణచందు, 94401 72642**

### పైనాపిల్ సల్సా...

కావలసిన పదార్థాలు: పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు: టమాటా ముక్కలు- అర కప్పు, కీరా, ఉల్లి, క్యాప్సికమ్ ముక్కలు - అర కప్పు, కొత్తిమీర - రెండు స్పూన్లు, పుదీనా - రెండు స్పూన్లు, మిరియాల పొడి - అర స్పూను, ఉప్పు - అర స్పూను, ఛాట్ మసాలా - అర స్పూను, నిమ్మరసం - రెండు స్పూన్లు.తయారుచేసే విధానం: ఓ వెడల్పాటి గిన్నెలో పైనాపిల్‌తో పాటు అన్ని కూరగాయల ముక్కలు, కొత్తిమీర, పుదీనా, మిరియాల పొడి, ఉప్పు, ఛాట్ మసాలా, నిమ్మ రసం వేసి అన్నీ బాగా కలిపితే పైనాపిల్ సల్సా రెడీ.

### జల్‌జీరాజి

కావలసిన పదార్థాలు: నీళ్లు - ఒకటిన్నర కప్పు, చింతపండు(వేడి నీళ్లలో నానబెట్టిన) - స్పూను, పుదీనా - అర కప్పు, జీలకర్ర - ఒకటిన్నర స్పూను, సోంపు - స్పూను, మిరియాలు - అర స్పూను, ఇంగువ - చిటికెడు, ఆమ్‌చూర్ - స్పూను, ఛాట్ మసాలా - స్పూను, యాలకులు - ఒకటి, బూందీ - రెండు స్పూన్లు, ఉప్పు - తగినంత. తయారుచేసే విధానం: పుదీనా ఆకుల్ని బాగా కడిగి, నానబెట్టిన చింతపండు నీళ్లతో పాటు గ్రైండర్‌లో వేయాలి. సోంపు గింజలు, మిరియాలు, జీలకర్ర, యాలకులు జతచేయాలి. ఇంకా ఆమ్‌చూర్, ఛాట్ మసాలా, ఇంగువ, ఉప్పు కూడా వేసి గ్రైండర్‌లో చట్నీలా చేసుకోవాలి. ఈ జల్‌జీరా చట్నీని ఓ గిన్నెలోకి తీసుకుని ఇందులో 1.5 కప్పుల నీళ్లని కలపాలి. ఓసారి రుచి చూసి ఉప్పు తక్కువగా ఉంటే కలుపుకోవాలి. చిక్కగా అనిపిస్తే మరికొన్ని నీళ్లని కలపొచ్చు. ఈ జల్‌జీరాను గాజు గ్లాసుల్లో పోసుకుని పైన కాస్త బూందీ, పుదీనా ఆకులు అలంకరిస్తే సరి. బూందీని ముందుగా నీళ్లలో నానబెట్టి నీటిని పిండేసి కూడా జల్‌జీరాలో కలుపుకోవచ్చు.వెయ్యేళ్లనాటి ఖండ లడ్డూ..

# వెయ్యేళ్లనాటి ఖండ లడ్డూ..

క్రీ.శ. 1025లో, పశ్చిమ చాళుక్య ప్రభువు రెండవ జయసింహ కోరికపై 'లోకోపకార' అనే తొలి విశ్వవిజ్ఞానకోశాన్ని చావుండరాయ అనే కవి కన్నడంలో రచించాడు. ఇదే సమయంలో తూర్పు చాళుక్య ప్రభువు రాజరాజనరేంద్రుడి కోరిక మీద పావులూరి మల్లన గణితశాస్త్ర గ్రంథం సారగణిత సంగ్రహం వెలువరించాడు. సరిగ్గా వెయ్యేళ్లక్రితం దక్షిణాదిలో ప్రాంతీయ భాషల్లో వెలువడిన తొలి వైజ్ఞానిక గ్రంథాలివి. లోకోపకారం కోసం పోటీపడ్డ ఇద్దరు ప్రభువుల విజ్ఞానోపాసనకు ఇదే నిదర్శనం! సంస్కృతంలో అప్పటివరకు నలుడి 'పాక దర్పణం' మాత్రమే ప్రామాణిక గ్రంథంగా ఉండగా, లోకోపకారంలోని సూపశాస్త్ర అధ్యాయం అనేక విస్తృతమైన వివరాలను అందించింది. 1950లో హెచ్. శేషయ్య కన్నడ టీకతో లోకోపకారాన్ని ప్రచురించగా, 2006లో ఏషియన్ అగ్రి ఫౌండేషన్ తరపున వాల్మీకి శ్రీనివాస అయ్యంగార్ దీని ఆంగ్ల అనువాదాన్ని తెచ్చారు. లోకోపకార గ్రంథంలో రోజువారీ ఆహార ధాన్యంగా బార్లీని వాడుకునే కొన్ని ఉపాయా లను వివరించాడు. బార్లీ ఇంగ్లీషు పదం. మన వాళ్లు యవధాన్యం అనేవారు. బార్లీ, ఓట్స్ ఒకే కుటుంబానికి చెందినవి. సమాన గుణధర్మాలు కలిగినా మనవి కాబట్టి, బార్లీ మనకి ఎక్కువ హితవుగా ఉంటుంది.

# హాకీ సీనియర్ కోచ్ కు అవమానం

ఆర్ డి టి సంస్థలో పనిచేస్తున్న హాకీ కోచ్ దౌర్జన్యం

సీనియర్ కోచ్ లు ఎవరూ కూడా ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్లోకి రాకూడదు... అంటూ ఆంక్ష...




అనంతపురం : అనంతపురం నగరంలోని జీవి వెంకటరమణ రిటైర్డ్,డిఎస్డిఓ,హాకీ చీఫ్ కోచ్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాల పిల్లలకు ఉచితంగా కోచింగ్ ఇస్తూ వారు నుంచి ఏమి ఆశించకుండా వాళ్లకు కావాల్సిన హాకి మెటీరియల్స్ అందిస్తూ హాకీ క్రిడలో అందరూ ఉత్తీర్ణత పొందాలని తద్వారా భావితరాలకు ఎంతో భవిష్యత్తు ఉంటుందని నా సమక్షంలో నేర్చుకున్న పిల్లలు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారని అటువంటి నాపై అమానుషంగా ప్రవర్తించడం సబబు కాదని సీనియర్ హాకీ కోచ్ వెంకటరమణ మీడియాకు వ్యక్తపరిచారు.ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మందికి కి విద్య నేర్పానని వారంతా ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని ఇప్పటికీ కూడా చాలామంది పిల్లలకు హాకీ నేర్పిస్తున్నానని వెంకటరమణ తెలిపారు.ఆర్డిటి సంస్థలో పనిచేస్తున్న చౌడేశ్వర ప్రసాద్, ఇక్కడికి సీనియర్ హాకీ కోచ్ లు రాకూడదని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, హాకీ క్రీడ పై కనీసమైన అవగాహన కూడ లేకుండా హాకి కోర్ట్ లో గోల్ పోస్ట్ కి జాలరీ,డైమెన్షన్ కొలతలు లేకుండా ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని వెంకటరమణ ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లా కలెక్టర్,ఎస్పీ తమ సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన మీడియా ద్వారా విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో కే.మారుతి ప్రసాద్ హాకీ డెవలప్మెంట్ క్లబ్ ప్రెసిడెంట్,

## వేసవిలో చేతులపై టాన్ పేరుకుండా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..




వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్క్‌లు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్క్‌ల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?




నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## మీ శరీరానికి కావాల్సిన పోషకాలు వీటిలో ఫుల్ ఉంటాయి..! తినడం అస్సలు మిస్సవ్వొద్దు..!



బాదంలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. వీటిని రాత్రి నానబెట్టి ఉదయం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కలుగుతాయి. జీర్ణం, గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, బరువు నియంత్రణ, నిద్ర సమస్యలు వంటి వాటికి బాదం ఎంతో సహాయపడుతుంది. బాదం గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే వీటిని నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పరగడుపున తింటే శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. రోజూ ఇలా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు బాదం గింజలను నీటిలో నానబెట్టాలి. ఉదయం వాటిని నీటిలోంచి తీసి వాటిపై ఉన్న పొట్టును తీసేసి తినాలి. ఇలా తింటే బాదంలో ఉన్న పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. నానబెట్టిన బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి వాటి నుంచి ఉపశమనం కలిగించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బాదం మంచి ఆప్షన్. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు ఆకలిని నియంత్రించి ఎక్కువగా తినకుండా ఆపుతాయి. తక్కువ కేలరీలు ఉన్నా ఎక్కువ పోషణను అందించే బాదం శరీరాన్ని ఉత్సాహంగా ఉంచుతుంది. బాదంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున బాదం తినడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. బాదంలో ఉండే విటమిన్ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు కణాల ఎదుగుదలకు సహాయపడతాయి. విద్యార్థులు తరచుగా దీన్ని తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బాదంలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం నరాలను ప్రశాంతంగా ఉంచి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు దీన్ని తినడం వల్ల నిద్రలో మార్పును గమనించవచ్చు. రోజూ కొన్ని బాదం లను నానబెట్టి తినే అలవాటు చేసుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ప్రయోజనాలు పొందవచ్చు.

## కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమ వ్యాయామాల గురించి మీకు తెలుసా..?



వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. మీ కాలేయం సంవత్సరాల తరబడి ఫిట్‌గా, చురుగ్గా ఉండాలని మీరు కోరుకుంటే, ఉత్తమ.. శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది.

### కపాలభాతి ప్రాణాయామం

ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శు భ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా.

### కాలేయానికి ఎలా ఉపయోగపడుతుంది?

కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.

## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

## జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..



ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్**

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

**చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం**

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు..**
**ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

**లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %దీ%9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

## ఇలాంటి గుణాలున్నావారు నిత్య అసంతృప్తి వాదులు..

# వీరు సుఖంగా ఉండరు.. ఎదుటివారు ఉంటే ఓర్వలేరు..



మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో ఒకరు విదురుడు. అంబిక దాసికి, వ్యాసుడికి జన్మించినవాడు విదురుడు. అతని తెలివితేటల కారణంగా ప్రజలు ఇప్పటికీ విదురుడిని గుర్తుంచుకుంటారు. విదురుడు తన జ్ఞానం, అనుభవం ద్వారా ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులను విదుర నీతిగా ప్రసిద్ధిగంచాయి. వీటిని పాటించడం వల్ల జీవితం అత్యున్నత స్థాయిలో ఉంటుందని పండితులు చెబుతారు. అదే విధంగా మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే సరైన మార్గదర్శకత్వం అవసరం.. అని విదుర్ నీతిలో అనేక విషయాలు చెప్పబడ్డాయి. మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే ప్రతికూల ఆలోచనలు వదిలి సానుకూల ఆలోచనలు చేయాలి. మంది గొప్ప వ్యక్తుల జీవితాలు, ఆలోచనల నుంచి ప్రేరణ పొందవచ్చు. అలాంటి ఆలోచనలు జీవితంలో ముందుకు సాగడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడతాయి. మహా భారతంలోని ముఖ్యమైన పాత్రలలో మహాత్మా విదురుడు ఒకరు. అతని తెలివితేటలు, జ్ఞానం, కృష్ణ భక్తీ వలన విదురుడిని నేటికీప్రజలు గుర్తుంచుకుంటారు. మహాత్మా విదురుడు చెప్పిన విధానాలను విదుర నీతి అంటారు. మహాత్మా విదురుడు ఎప్పుడూ అసంతృప్తిగా ఉండే వ్యక్తుల గురించి తన నీతి శాస్త్రంలో చెప్పాడు. వీరు ఎప్పుడు సంతోషంగా ఉండరు.. దుఃఖ పడుతూనే జీవితాన్ని గడిపెస్తారని అన్నారు. అసూయ విదుర నీతి ప్రకారం ఇతరుల పురోగతిని చూసి అసూయపడే వ్యక్తి తన జీవితంలో ఎప్పుడూ విచారంగా ఉంటాడు. ఈ రకమైన గుణం అంటే అసూయ గుణం వ్యక్తులకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉంటుంది. అసూయతో జీవించే వ్యక్తి అవతలి వ్యక్తిలో ప్రతికూలత ఆలోచనలను కూడా పెంచుతాడు. ద్వేషించే గుణం ద్వేషం లేదా అసహ్యం అనేది మిమ్మల్ని లోపలి నుంచి దహించి వేసే భావన . ఇతరుల పట్ల అకారణ ద్వేషం ఉన్న వ్యక్తి చివరికి ప్రతికూలత ను ఒంటరితనాన్ని ఎంచుకుంటాడు. అది తప్ప వీరికి మరేమీ మిగలదు. ఇతరులను ద్వేషించే వ్యక్తి తన దగ్గరి బంధువుల నుంచి కూడా దూరం అవుతాడు.

### గబ్బిలాల నుంచి వీటిని నేర్చుకుంటే.. జీవితంలో ఎప్పటికీ బాధపడరు.

అసంతృప్తి జీవితంలో సంతోషంగా ఉండాలంటే ఉన్నదానితో సంతృప్తి చెందాలి. విదుర నీతి ప్రకారం తనకి ఉన్న దానితో సంతృప్తి చెందని వ్యక్తి ఎల్లప్పుడూ అసంతృప్తిగా ఉంటాడు. అలాంటి వారికి ఆనంద సాధనాలు ఉన్నప్పటికీ వారు ఎప్పుడూ సంతోషంగా ఉండరు.

### కోపం- అనుమానం

కోపంగా ఉన్న వ్యక్తి జీవితంలో ఎప్పుడూ దుఃఖం ఉంటుందని మహాత్మా విదురుడు అన్నాడు. అధికంగా కోపం తెచ్చుకునే వ్యక్తి జీవితంలో సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. సంబంధాలను కూడా పాడు చేస్తుంది. ఇంకా విదుర నీతిలో ప్రతి చిన్న విషయాన్ని అనుమానించి, తన జీవితాన్ని నిత్యం సందేహంతో గడిపే వ్యక్తి జీవితం దుఃఖించదాంతోనే గడిచిపోతుందని చెప్పాడు. ఇతరులపై ఆధారపడి ఉండటం కష్టపడి పనిచేయడం ద్వారానే విజయం లభిస్తుంది. కష్టపడి పనిచేయడం మానేసి ఇతరులపై ఆధారపడే వ్యక్తికి సమాజంలో తగినంత గౌరవం లభించదు. అలాంటి వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడు.

# ఐటీఆర్ దాఖలు చేసే ముందు ఈ రెండు పనులు చేయండి.. లేకుంటే మీకు రీఫండ్ రాదు!




ఫారం 26 అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే.. ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే సమయం వచ్చినప్పుడు చాలా మంది పన్ను చెల్లింపుదారులు తొందరపడి తమ రిటర్న్‌లను దాఖలు చేస్తారు. కానీ మీరు ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు అందుకోకూడదనుకుంటే లేదా మీ పన్ను వాపసు నిలిచిపోయినట్లయితే, దాఖలు చేసే ముందు, ఖచ్చితంగా ఫారమ్ 26%వార్షిక సమాచార ప్రకటన తనిఖీ చేయండి. ఫారం 26% అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే, మీరు పన్ను క్రెడిట్ పొందడంలో సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. అందువల్ల రిటర్న్ దాఖలు చేసే ముందు అన్ని ఎంట్రీలు సరిగ్గా నమోదు అయ్యాయో నిర్ధారించుకోవడం ముఖ్యం.

### ఫారమ్ 26% ని తనిఖీ చేయాలి:

అనేది ఫారం 26% కంటే ఎక్కువ సమాచారాన్ని అందించే వివరణాత్మక పత్రం. ఇది బ్యాంకు నుండి పొందిన వడ్డీ, డివిడెండ్, షేర్లు, మ్యూచువల్ ఫండ్ల కొనుగోలు, అమ్మకం, అద్దె, విదేశీ లావాదేవీలు, క్రెడిట్ కార్డ్ ఖర్చుల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. అనేది మీ మొత్తం ఆర్థిక ప్రొఫైల్ బ్లూప్రింట్, ఇది పన్ను శాఖ వద్ద అందుబాటులో ఉంటుంది. మీరు మీ ఐటీఆర్‌లో ఎటువంటి సమాచారాన్ని పూరించకపోయినా, అదిలో నమోదు చేయబడితే, మీకు తర్వాత ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు రావచ్చు. అందువల్ల ని తనిఖీ చేయడం చాలా ముఖ్యం. అలాగే ఏదైనా వ్యత్యాసం గమనించినట్లయితే, పోర్టల్‌లో అభిప్రాయాన్ని అందించండి.

### ఎప్పటి వరకు ఐటీఆర్ దాఖలు చేయవచ్చు?

2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఐటీఆర్ దాఖలు చేయడానికి చివరి తేదీ జూలై 31, 2025 (ఆడిట్ కాని సందర్భాలలో). ఫారమ్‌లు ఇంకా పూర్తిగా అప్‌డేట్ చేసినప్పటికీ.. మీరు ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ద్వారా మీ ఐటీఆర్ ని ఇప్పుడే ప్రారంభించవచ్చు. ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ఒక చిన్న దశ కానీ చాలా ముఖ్యమైన దశ. ఇది మీ రిటర్న్‌ను సరిగ్గా ఉంచడమే కాకుండా, పన్ను వాపసులో జాప్యం, నోటీసు వంటి సమస్యలను కూడా నివారించవచ్చు.

# ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు.. ఈ జాబితాలో భారతదేశం ఉందా?











అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం. అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం.

1 / 6

ఆస్ట్రేలియా జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది. ఆస్ట్రేలియా- జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది.

2 / 6

రష్యా జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని. రష్యా- %ఖూ+ూ% జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని.

3 / 6

దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది. దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది.

4 / 6

అమెరికా- యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది. అమెరికా యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది.

5 / 6

ఇండోనేషియా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది. ఇండోనేషియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది.

# విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయినప్పుడు వేగం ఎంత? ఎన్ని రకాల ల్యాండింగ్స్



రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.. మే 21న ఢిల్లీ నుండి శ్రీనగర్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో 227 మంది ప్రయాణికులకు ఆ ప్రయాణం మరపురాని అనుభవంగా మారింది. విమానం గాల్లో ఎత్తుకు చేరుకోగానే వాతావరణం మారిపోయింది. అలాగే అకస్మాత్తుగా భారీ వడగళ్ల తుఫాను, బలమైన అల్లకల్లోలం. అంటే గాలులు విమానాన్ని కుదిపేశాయి. పరిస్థితి చాలా తీవ్రంగా మారింది. పైలట్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. అంటే, విమానం షెడ్యూల్ చేసిన గమ్యస్థానానికి ముందే సమీపంలోని విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అత్యవసర ల్యాండింగ్ అంటే ఏమిటి? దాని విధానం ఏమిటి? అటువంటి పరిస్థితిలో పైలట్ ఏం చేస్తారో తెలుసుకుందాం.

### అత్యవసర ల్యాండింగ్ ఎప్పుడు జరుగుతుంది?

విమానం అకస్మాత్తుగా సాంకేతిక సమస్యను ఎదుర్కొన్నప్పుడు లేదా ఇంజిన్ వైఫల్యం, ఇంధన లీక్, క్యాబిన్ ఒత్తిడి కోల్పోవడం, ల్యాండింగ్ గేర్ సమస్యలు లేదా వైద్య అత్యవసర పరిస్థితి వంటి నిరంతర విమాన ప్రయాణాన్ని ప్రమాదకరంగా మార్చే ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు పైలట్ అత్యవసర ల్యాండింగ్ అవసరం అవుతుంది.

### ఎన్ని రకాల అత్యవసర ల్యాండింగ్‌లు ఉన్నాయి?

ఫెడరేషన్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నివేదిక ప్రకారం.. అత్యవసర ల్యాండింగ్‌లు ప్రధానంగా మూడు రకాలుగా ఉంటాయి.

బలవంతంగా ల్యాండింగ్ ఇంజిన్ అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు, వెంటనే ల్యాండ్ చేయవలసి వచ్చినప్పుడు.

ముందు జాగ్రత్త ల్యాండింగ్ ఇంధనం అయిపోవడం వంటి స్పష్టమైన ప్రమాదం ఉన్నప్పుడు పైలట్ ముందు జాగ్రత్త చర్యగా ల్యాండింగ్ చేస్తాడు.

ల్యాండింగ్ విమానం భూమిపై కాకుండా నీటిపై (నది, సరస్సు లేదా సముద్రం) దిగవలసి వచ్చినప్పుడు.

అత్యవసర ల్యాండింగ్ సమయంలో విమానం వేగం ఎంత?

సాధారణంగా సాధారణ ల్యాండింగ్‌లో విమానం వేగం గంటకు 240 నుండి 300 కి.మీ. కానీ అత్యవసర ల్యాండింగ్ సమయంలో పైలట్ వేగాన్ని తగ్గిస్తాడు. ఇది సాధారణంగా గంటకు 150 నుండి 200 కి.మీ.ల మధ్య ఉంటుంది. ఎందుకంటే ఎక్కువ వేగంతో ఆపడానికి ఎక్కువ దూరం అవసరం.

### అత్యవసర పరిస్థితుల్లో పైలట్ ఏమి చేస్తాడు?

పైలట్ ప్రమాద సంకేతం అందుకున్న వెంటనే, అతను త్వరగా కొన్ని దశలను అనుసరిస్తాడు.

"మేడే" అని పిలవడం: ముందుగా, పైలట్ "మేడే మేడే మేడే" అని పిలవడం ద్వారా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కి హెచ్చరిక చేస్తాడు.

ల్యాండింగ్ సైట్‌ను ఎంచుకోవడం: పైలట్ సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకుంటాడు. సమీప రన్‌వే, హైవే, ఓపెన్ ఫీల్డ్.

వేగం, ఎత్తును నియంత్రించడానికి: ఫ్లాప్‌లు, ల్యాండింగ్ గేర్‌లను ఉపయోగించి, విమానం గాలిలో నిలిచిపోకుండా వేగం, ఎత్తును తగ్గిస్తారు.

గాలి దిశను పరిగణనలోకి తీసుకోవాలి: విమానం సహజంగా నెమ్మదించేలా ల్యాండింగ్ ఎల్లప్పుడూ గాలికి వ్యతిరేకంగా జరుగుతుంది.

ఇంజిన్ లేదా వ్యవస్థను ఆపివేయడం: ఇంజిన్‌కు మంటలు లేదా ప్రమాదం ఉంటే ఇంధన సరఫరా, విద్యుత్ వ్యవస్థను నిలిపివేస్తుంది.

ప్రయాణికులు సిద్ధం కావాలి: క్యాబిన్ సిబ్బంది ప్రయాణికులను "బ్రేస్ పొజిషన్" తీసుకోవాలని, సీట్ బెల్టులు బిగించుకోవాలని, మాస్క్‌లు ధరించాలని కోరుతున్నారు.

రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.

# ఉబర్‌లో అడ్వాన్స్‌డ్ టిప్స్ ఫీచర్.. సెంట్రల్ కన్స్యూమర్ నోటీసు జారీ!





కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లోని ఒక పోస్ట్‌లో .. ఉబర్ తన అడ్వాన్స్‌డ్ టిప్ ఫీచర్‌కు సంబంధించి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నోటీసు జారీ చేసింది. ఈ ఫీచర్ కింద, వేగవంతమైన సేవ పేరుతో కస్టమర్ల నుండి టిప్స్ తీసుకుంటున్నారు. దీనిని అన్యాయమైన వ్యాపార పద్ధతిగా వర్గీకరించింది. ఈ ఫీచర్‌పై ఉబర్ నుండి వివరణ కోరింది. అలాగే ఇది అదనపు ఛార్జీల కోసం కస్టమర్లపై ఒత్తిడి తెస్తున్నట్లుగా పేర్కొంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లోని ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. వేగవంతమైన సర్వీస్ పేరుతో కస్టమర్లను ముందస్తుగా టిప్ ఇవ్వమని బలవంతం చేయడం లేదా ప్రేరేపించడం అనైతికమైనది.. దోపిడీకి దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రవర్తన స్పష్టంగా అన్యాయమైన వాణిజ్య పద్ధతి. ఈ విషయంపై %జజూూ% దృష్టి సారించింది. ఆ తర్వాత అధికారం ఉబర్‌కు నోటీసు పంపి సమాధానం కోరిందని మంత్రి చెప్పారు. కస్టమర్ సంబంధిత సేవలన్నింటిలోనూ న్యాయంగా, పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేలా చూసుకోవాలని ఆయన అన్నారు.

# బ్యాంకింగ్ మోసాలకు చెక్.. త్వరలో అన్ని సేవలకు ఒకటే నెంబర్?




ఇటీవల కాలంలో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా ప్రజలు ఎక్కువగా తమ సొమ్మును బ్యాంకుల్లోనే నిల్వ ఉంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంచి ఉన్న చోటే చెడు ఉందనే చందాన బ్యాంకింగ్ రంగంలో మోసాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో మోసాలపై కంప్లైంట్ చేయడానికి ఒక్కో బ్యాంక్ ఒక్కో నెంబర్ పెడుతుంది. ఇది వినియోగదారులకు ఇబ్బందిగా ఉండడంతో అన్ని బ్యాంకులు ఒకే నంబర్ వాడేలా చర్యలు తీసుకోబోతున్నారు. భారతదేశంలో త్వరలో బ్యాంకులు ఇన్‌కమింగ్ కాల్ సామర్థ్యాలతో వ్యక్తిగత జాతీయ కాలింగ్ నంబర్‌లను ఉపయోగించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యలు ద్వారా అధికారిక కాల్స్‌ను కస్టమర్‌లు సులభంగా గుర్తించవచ్చు. అలాగే బ్యాంకింగ్ రంగ మోసాలు కూడా తగ్గే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకులు "1600%ఇఇ%" సిరీస్‌లోని మల్టీ అవుట్‌బౌండ్-ఓన్లీ నంబర్‌లను ఉపయోగిస్తున్నాయి. అయితే ఇవి ఇన్‌కమింగ్ కాల్స్‌కు మద్దతు ఇవ్వవు. కాబట్టి ప్రస్తుతం బ్యాంకులు ప్రతి బ్యాంకుకు ఒక ప్రత్యేకమైన జాతీయ నంబర్‌ను కేటాయించే వ్యవస్థను ప్రతిపాదించాయి. ముఖ్యంగా 1600%ఇఇ% సిరీస్‌లో ఉండే నంబర్ ద్వారా ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ సామర్థ్యాలతో వస్తుంది. ప్రతి బ్యాంకుకు ఒక జాతీయ నంబర్, అలాంటి నంబర్లకు ఇన్‌బౌండ్ కాల్‌లను అనుమతించడం వల్ల కస్టమర్ భద్రత, అనుభవం మరింత మెరుగుపడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపాయని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే రుణ రికవరీ కోసం ఈ నంబర్లనే ఉపయోగించే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ ఈ విధానాన్ని కొన్ని బ్యాంకులు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియలను అవుట్‌సోర్స్ చేస్తున్నందున మూడో పార్టీ ఏజెంట్లు కూడా 1600%ఇఇ% సిరీస్‌ను ఉపయోగించాల్సి ఉంటుందా. లేదా? అనే దానిపై అనిశ్చితి ఉంది. ఈ విషయంపై ఆర్‌బీఐ, టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి స్పష్టత కోరుతున్నట్లు పలువురు నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అదనంగా బ్యాంకులు 1600%ఇఇ% నంబర్‌ల వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలను, సంప్రదించడానికి ముందస్తు అనుమతి ఇచ్చిన క్లయింట్‌లకు మినహాయింపులను అభ్యర్థిస్తున్నాయని పేర్కొంటున్నారు.

# మాస్‌కు మత్తెక్కించే ఎలక్ట్రిక్ బైక్.. ఫీచర్లు, సామర్థ్యం వివరాలివే..!



ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ లో అనేక కొత్త మోడళ్లు సందడి చేస్తున్నాయి. స్టైల్, రేంజ్, పికప్ తదితర వాటిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. గతంలో ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు మాత్రమే విడుదలయ్యేవి. వాటికి ఆదరణ బాగున్నా.. బైక్ లంటే ఇష్టపడేవారు మాత్రం దూరంగా ఉండేవారు. ఇప్పుడు స్కూటర్లతో పాటు బైక్ ల విభాగంలోనూ ఎలక్ట్రిక్ వాహనాలు విడుదలవుతున్నాయి. ప్రస్తుతం బెంగళూరుకు చెందిన జెనో అనే ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్ కంపెనీ.. ఎమారా పేరుతో మోటారు సైకిల్ ను విడుదల చేసింది. ఇది దేశంలోనే మొదటి స్పోర్ట్ యుటిలిటీ ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ (ఎస్ యూఈఎమ్) అని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఆ బైక్ ప్రత్యేకతలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. జెనో ఎమారా ఎలక్ట్రిక్ బైక్ ప్రత్యేకతల్లోకి వెళితే.. ఈ బండి సుమారు 250 కిలోల బరువు మోస్తుంది. మిగిలిన ఈవీలతో పోల్చితే రెట్టింపు సామర్థ్యం కలిగి ఉంది. దీనిలోని 4 కేడబ్ల్యూహెచ్ ఆన్ బోర్డ్ బ్యాటరీని 8 కేడబ్ల్యూహెచ్ వరకూ విస్తరించుకోవచ్చు. సింగిల్ చార్జింగ్ పై సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 95 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. మాస్ మార్కెట్ ను లక్ష్యంగా చేసుకుని ఈ బండిని తయారు చేశారు. మల్టీ మోడల్ చార్జింగ్ ఎకో సిస్టమ్ తో జెనో బైక్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. బ్యాటరీ స్వాపింగ్, ఫాస్ట్ చార్జింగ్, హోమ్ చార్జింగ్ లను వినియోగదారులు ఎంపిక చేసుకోవచ్చు. దీని ద్వారా చార్జింగ్ విషయంలో వినియోగదారులకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి దేశంలోని కీలక ప్రాంతాల్లో చార్జింగ్ సదుపాయాలను కల్పించాలని జెనో లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి దేశమంతటా 20 వేలకు వాటిని విస్తరించనుంది. జెనో ఎమారా బైక్ ను ప్రజలందరికీ అందుబాటులో ధరలో తీసుకురానున్నారు. వినియోగదారులు ఆ బైక్ ను బ్యాటరీతో కొనుగోలు చేయవచ్చు. లేదా బ్యాటరీ యూజ్ ఏ సర్వీస్ (బాస్) విధానాన్ని ఎంచుకోవచ్చు. బ్యాటరీతో పాటు బైక్ ను రూ.1,19,000కు కొనుగోలు చేసుకోవచ్చు. ముందుగా ఆర్డర్ చేసుకున్న 5 వేల మందికి రూ.లక్షకే అందజేస్తారు. ఆ తర్వాత ఐదువేల ఆర్డర్లకు రూ.1,04,000కు అందిస్తారు. పదివేల నుంచి 20 వేల వరకూ వచ్చిన ఆర్డర్లకు రూ.1,09,000 చొప్పున తీసుకుంటారు. బాస్ విధానంలో బైక్ ప్రారంభ ధర రూ.64 వేల నుంచి మొదలవుతుంది. సబ్ స్క్రైబర్లు ప్రీ పెయిడ్ ఎనర్జీ ప్లాన్లను తీసుకోవచ్చు. 48 కేడబ్ల్యూహెచ్ కి నెలకు రూ.1500, అలాగే 120 కేడబ్ల్యూహెచ్ కు నెలకు రూ.2500, లేదా కేడబ్ల్యూహెచ్ కి రూ.52 చొప్పున పోస్టు పెయిడ్ ఆప్షన్ తో వెళ్లవచ్చు. బాస్ విధానంలో మొదటి 5 వేల మందికి రూ.64 వేలు, ఆ తర్వాత ఐదువేల మందికి రూ.69 వేలు, అనంతరం మరో పది మందికి రూ.74 వేలకు బండిని అందజేస్తారు. ఎమారా బైక్ కోసం ముందుగా ఆర్డర్ చేసుకోవచ్చు. జెనో వెబ్ సైట్, మొబైల్ యాప్ ద్వారా రూ.935 చెల్లించి బుక్కింగ్ చేసుకునే అవకాశం ఉంది. వీరికి ప్రత్యేక తగ్గింపు ధర, డెలివరీ స్లాట్లు లభిస్తాయి. 2026లో ఈ బైక్ డెలివరీలు జరుగుతాయి.

# ఐపీఎల్ ఫ్రాంఛైజీలకు భారీ షాక్!..



ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఆ జట్టు స్టార్ బౌలర్, ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ 2025 2025)లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. కాగా భారత్- పాకిస్తాన్ ) మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో క్యాష్ రిచ్ లీగ్‌ను తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే.

### అలిసా హేలీతో కలిసి

ఈ క్రమంలో కొంతమంది విదేశీ ఆటగాళ్లు స్వదేశాలకు తిరిగి వెళ్లిపోయారు. ఇందులో స్టార్క్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తన భార్య అలిసా హేలీతో కలిసి ఈ పేస్ బౌలర్ సిడ్నీకి చేరుకున్నాడు. అయితే, అక్కడి స్థానిక మీడియాతో మాట్లాడేందుకు అతడు నిరాకరించాడు.

### భారత్‌కు తిరిగి వెళ్లడు!

ఈ నేపథ్యంలో స్టార్క్ మేనేజర్ స్పందిస్తూ.. ఐపీఎల్-2025 పునః ప్రారంభమైనా స్టార్క్ భారత్‌కు తిరిగి వెళ్లే అవకాశం లేదని ఆస్ట్రేలియా నైన్ న్యూస్‌కు తెలిపాడు. దీంతో మిగిలిన మ్యాచ్‌లలో ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్క్ సేవలను కోల్పోనున్నట్లు తెలుస్తోంది.

### వారు కూడా దూరమే..!

ఇక మెల్‌బోర్న్ వార్తా పత్రిక 'ది ఏజ్' కథనం ప్రకారం.. ఒకవేళ తమ ఆటగాళ్లు తిరిగి ఇండియాకు వెళ్లవద్దని నిర్ణయించుకుంటే.. క్రికెట్ ఆస్ట్రేలియా (%జూా%) వారికి పూర్తి మద్దతుగా ఉండనుంది. కాగా స్టార్క్‌తో పాటు ఆసీస్ కెప్టెన్, సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్లు ప్యాట్ కమిన్స్, ట్రవిస్ హెడ్ కూడా తిరిగి భారత్ రాకపోవచ్చు.

### ఫైనల్ ఆడాలి

ఇప్పటికే సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించింది. మరోవైపు.. మే 16 నుంచి ఐపీఎల్-2025 తిరిగి మొదలైనా.. మే 30న ముగుస్తుందనే వార్తలు వస్తున్నాయి. అయితే, జూన్ 11 నుంచే ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2025 ఫైనల్ ఆడాల్సి ఉంది. ఇంగ్లండ్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగే ఈ మెగా మ్యాచ్‌కు ఆటగాళ్లు ముమ్మరంగా ప్రాక్టీస్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి తరుణంలో భారత్‌కు వెళ్లి వచ్చి.. వెంటనే మళ్లీ ఈ మ్యాచ్‌కు సిద్ధం కావడం కాస్త కష్టంగా మారుతంది. ఈ నేపథ్యంలో కమిన్స్, హెడ్‌లతో పాటు స్టార్క్ కూడా స్వదేశంలోనే ఉండిపోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. మరోవైపు.. న్యూజిలాండ్ క్రికెటర్లు కూడా ఇప్పటికే స్వదేశానికి చేరుకోగా.. సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు మాత్రం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. మే 25 వరకు నిరభ్యంతర పత్రాల గడువు ఉంది.. కాబట్టి ఆ తర్వాతే ఆటగాళ్లను తిరిగి రమ్మని ఆదేశించే అవకాశం ఉంది.

### రూ. 11.75 కోట్ల భారీ ధరకు

కాగా.. ఐపీఎల్-2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ మిచెల్ స్టార్క్‌ను రూ. 11.75 కోట్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇప్పటికి అతడు 14 వికెట్లు పడగొట్టాడు. ఢిల్లీ తరఫున ఈ సీజన్‌లో టాప్ వికెట్ టేకర్‌గా ఉన్నాడు. మరోవైపు.. ఢిల్లీ పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని ఆరు గెలిచి పట్టికలో ఐదో స్థానంలో ఉంది. కాగా పంజాబ్ కింగ్స్‌తో గురువారం నాటి ఢిల్లీ మ్యాచ్ ఉద్రిక్తతల కారణంగా అర్థంతరంగా ఆగిపోయిన విషయం తెలిసిందే.

## కోహ్లీ రిటైర్మెంట్ వెనుక కారణాలు ఇవేనా?



టీమిండియా దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి క్రికెట్ లోకానికి ఊహించని షాక్ ఇచ్చాడు. 14 ఏళ్ల పాటు టెస్టు క్రికెట్ ఆడటం గర్వంగా ఉందని చెబుతూ.. సల్లాగా ఒక సోషల్ మీడియా పోస్ట్‌తో అభిమానులను శోకసంద్రంలో ముంచేశాడు. ఇప్పటికీ ఇండియన్ టీమ్‌లో ఫిట్‌నెస్ విషయంలో నంబర్ వన్‌గా ఉన్న కోహ్లీ ఎందుకు రిటైర్మెంట్ ఇచ్చాడా అని క్రికెట్ అభిమానులు బాధపడుతున్నారు. రెండు రోజుల క్రితమే కోహ్లీ రిటైర్మెంట్‌పై లీకులు వచ్చాయి. నేను రిటైర్ అవుతాను అని కోహ్లీ బీసీసీఐకి చెప్పినట్లు, అందుకు బీసీసీఐ లేదు లేదు మరోసారి ఆలోచించు.. నువ్వు టీమ్‌లో ఉండాలని చెప్పినట్లు గుప్పుమన్నాయి. అవి నిజం కావొద్దని కోహ్లీ ఫ్యాన్స్ అంతా ప్రార్థనలు చేశారు. కానీ, చివరికి అదే నిజమైంది. విరాట్ కోహ్లీ టెస్ట్‌లుకు రిటైర్మెంట్ ప్రకటించేశాడు. ఈజీగా ఇంకో నాలుగైదేళ్లు ఆడతాడని అనుకుంటూ ఇలా ఉన్నపళంగా గుడ్‌బై చెప్పేశాడు. నిజంగానే కోహ్లీ తానే స్వయంగా నిర్ణయం తీసుకున్నాడా? లేదా దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో క్రికెట్ అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత టీమ్ అంతా అతలాకుతలం అవుతుందని చాలా మంది ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. నిజానికి ఛాంపియన్స్ ట్రోఫీ ఒక్కటి కాకుండా కోచ్‌గా గంభీర్ ట్రాక్ రికార్డ్ ఏమంతా గొప్పగా లేదు. బీజీటీ 2024-25లో దారుణ ఓటమి, న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల్లో క్వీన్ స్వీప్, శ్రీలంకలో వన్డే సిరీస్ ఓటమి ఇలా ఫేలవంగా సాగింది. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీ గెలవగానే.. గంభీర్‌లో గర్వం, జట్టు శాసించే తత్వం బాగా పెరిగిపోయిందని క్రికెట్ అభిమానుల అంటున్నారు. అందుకు కారణం.. మొన్న రోహిత్ శర్మ రిటైర్మెంట్, ఇప్పుడు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్. టీ20 వరల్డ్ కప్ 2024 తర్వాత వీరిద్దరితో పాటు జడేజా కూడా పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వాలని, అలాగే టీ20 వరల్డ్ కప్ గెలిచిన మంచి సందర్భం చూసి వాళ్లు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇన్ ఫ్యాక్ట్ కోహ్లీ ఇప్పటికీ టీ20ల్లోనూ అదరగొడుతున్నాడు. ఐపీఎల్ 2025లో అప్పుడే 500 ప్లస్ రన్స్ కొట్టేశాడు. చిన్న గ్రౌండ్‌లో ఏకంగా నాలుగు రన్స్ ఉరికాడు.. ఫిట్‌నెస్ ఇంకా ఫామ్ విషయంలో యువ క్రికెటర్ల కంటే బెటర్గా ఉన్నాడు. సరే టీ20 క్రికెట్ పోతే పోయింది.. టెస్టులు, వన్డేలు అన్న రోహిత్, కోహ్లీ ఆడతారు కదా అనుకున్నారు ఫ్యాన్స్. పైగా రోహిత్ నాలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉంది, కెప్టెన్సీ చేయడాన్ని ఎంజాయ్ చేస్తున్నాను, ఇంగ్లండ్‌తో రాణిస్తాను అని ప్రకటించిన కొన్ని రోజులకే రిటైర్మెంట్ ప్రకటించాడు. కనీసం ఇంకో నాలుగేళ్లు ఆడతాడు అని అనుకున్న కోహ్లీ కూడా ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటించాడు. కొన్ని రోజుల క్రితం వీళు చెప్పిందేంటి.. ఇప్పుడు జరుగుతుందేంటి..? కచ్చితంగా రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ వెనుక కోచ్ గౌతమ్ గంభీర్ హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## విరాట్ కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత
# భారత టెస్ట్ జట్టు ప్లేయింగ్ అంచనా!



భారత క్రికెట్ అభిమానులకు డిజప్పాయింట్ చేస్తూ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన విషయాన్ని తన సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించాడు. ఇది ఊహించినదే అయినప్పటికీ, భారత క్రికెట్‌కు ఇది ఒక పెద్ద లోటే. ఈ మధ్యనే రోహిత్ శర్మ కూడా టెస్ట్‌లకు గుడ్‌బై చెప్పగా, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మధ్యలో రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు ఎలా ఉండబోతుందో చూద్దాం. ఇది నూతన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌కు ఆరంభం కూడా. దీంతో రాబోవు రోజుల్లో టీమిండియాకు ప్లేయింగ్ ఎలవెన్ గురించి అంచనా మొదలైంది. రోహిత్, విరాట్ కోహ్లీ తర్వాత భారత జట్టు తుది ఎంపిక యషస్వి జైస్వాల్ ఇటీవలి ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు, మూడు అర్ధ శతకాలు సాధించిన జైస్వాల్ ఓపెనర్‌గా దాదాపుగా ఖాయం. 2. కె.ఎల్. రాహుల్ ఆస్ట్రేలియాలోని పర్థ్ టెస్ట్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యం అందించి జట్టుకు విజయ బాట పట్టించాడు. ఇంగ్లాండ్‌లో సెంచరీ చేసిన అనుభవం కూడా ఉంది. నంబర్ 3 స్థానం కోసం ఉత్తమ ఎంపిక. కెప్టెన్‌గా అవకాశం రావొచ్చు. గబ్బా టెస్ట్‌లో చేసిన 91 పరుగులు ఇప్పటికీ గుర్తుంటాయి . అజింక్య రహానే / కరుణ్ నాయర్ ఇంగ్లాండ్‌లో ఎక్కువ అనుభవం ఉన్న రహానే లేదా ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత ప్రదర్శన చేసిన కరుణ్ నాయర్‌కి అవకాశం ఉండొచ్చు. 5. రిషభ్ పంత్ - వికెట్ కీపర్):ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు చేసిన అనుభవం ఉన్న పంత్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో కీలకంగా మారతాడు.

బౌలింగ్ ఎంపికలు:

6. నితీష్ కుమార్ రెడ్డి టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా కూడా ఆడగల ఈ యువ ఆటగాడు, మధ్య మాధ్యం పేస్‌తో ఇంగ్లాండ్‌లో ప్రధాన ఆయుధంగా మారొచ్చు. 7. రవీంద్ర జడేజా : ఇంగ్లాండ్‌లో సెంచరీ చేయడం, మంచి బ్యాటింగ్ నైపుణ్యం ఉండటం వల్ల జడేజా కీలక పాత్ర పోషించవచ్చు. బౌలింగ్‌లో తన సగటు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. 8. ప్రసిద్ధ్ క్రిష్ణా వికెట్లు తీయగల శక్తి ఉన్న ప్రసిద్ధ్ ఈసారి విదేశీ టెస్ట్ సిరీస్‌లో ఔట్‌స్టాండింగ్ ప్రదర్శన ఇవ్వవచ్చు. 9. మహ్మద్ సిరాజ్ 2021లో ఇంగ్లాండ్‌లో 23 వికెట్లు తీయడంతో తన ప్రభావాన్ని ఇప్పటికే చూపించాడు. లైన్, లెంగ్త్ కంట్రోల్‌తో పనిచేసే ఓ హార్డ్ వర్కింగ్ బౌలర్. 10. జస్‌ప్రీత్ బుమ్రా: ఆరోగ్యంగా ఉంటే బుమ్రా అనేది టీమ్‌కు బ్రహ్మాస్త్రం. స్వింగ్, సీమ్‌తో ఎవరినైనా కష్టపెడగల శక్తి ఉన్న ప్రధాన బౌలర్. 11. ఆకాశ్ దీప్ ఇటీవల ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌కు వ్యతిరేకంగా మంచి లైన్, లెంగ్త్‌తో ప్రభావం చూపించిన ఆకాశ్ దీప్, మరో అవకాశం కోసం సిద్ధంగా ఉన్నాడు. ఈ జట్టుతో భారత్ టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతోంది. కోహ్లీ, రోహిత్, అశ్విన్ లాంటి దిగ్గజాల రిటైర్మెంట్ తర్వాత యువతకు అవకాశాల వేదిక ఇది.

## ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకోండి..
# మీ నాయకుడు తిరిగి వస్తున్నాడు!



2025 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన రజత్ పాటిదార్ గాయం కారణంగా సస్పెన్షన్‌కు ముందు కనీసం రెండు మ్యాచ్‌లు మిస్ అయ్యే అవకాశముందని అంచనా వేయబడినప్పటికీ, సస్పెన్షన్ వారం అతనికి కోలుకునే సమయాన్ని కల్పించింది. నివేదిక ప్రకారం, పాటిదార్ గాయం నుంచి బాగా కోలుకుంటున్నాడు, మిగిలిన మ్యాచ్‌లకు పూర్తిగా అందుబాటులో ఉండే అవకాశం ఎక్కువగా ఉంది. మే 3న చెన్నై సూపర్ కింగ్స్‌తో చిన్నస్వామి మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అతను వేలి గాయంతో బాధపడుతూ బయటకు వెళ్లాడు. %=జదీ% వైద్య బృందం అతనికి 10 రోజుల విశ్రాంతి అవసరమని సూచించింది. ఈ నేపథ్యంలో మే 16న లీగ్ తిరిగి ప్రారంభమైతే, పాటిదార్ పూర్తిగా ఫిట్‌గా ఉండే అవకాశాలు ఉన్నాయి. అయితే, ప్లేఆఫ్‌లు సమీపిస్తున్న తరుణంలో, అలాగే భారత్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని, %=జదీ% యాజమాన్యం అతనిని త్వరగా బరిలోకి దించడంపై జాగ్రత్తగా ఉండవచ్చు. కావున, అతని గాయం పూర్తిగా తగ్గినా, జట్టుకు అతన్ని విశ్రాంతినివ్వడంపై ఆలోచించే అవకాశం ఉంది. అతను లేనప్పుడు, జితేష్ శర్మ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇదిలా ఉంటే, ఈ సీజన్‌లో %=జదీ% 11 మ్యాచ్‌ల్లో 16 పాయింట్లు సాధించి మంచి స్థితిలో ఉంది. లీగ్ తిరిగి ప్రారంభమైన తర్వాత ప్లేఆఫ్ అర్హత దాదాపు ఖచ్చితంగా కనిపిస్తోంది, ముఖ్యంగా టోర్నమెంట్ హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వేదికలకు మారితే, %=జదీ%కి సొంత మైదాన ప్రయోజనం లభిస్తుంది. అయితే, లీగ్ రీస్టార్ట్ సమయంలో వారి విదేశీ ఆటగాళ్ల లభ్యతపై ఇంకా స్పష్టత లేదు. ముఖ్యంగా, ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ తిరిగి రాకపోవచ్చు అనే ఉన్నాయి. ఈ సీజన్‌లో 18 వికెట్లు తీసిన అతను %=జదీ%కి అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు, కాబట్టి అతని లేకపోవడం జట్టుకు పెద్ద లోటే. అందువల్ల, టోర్నమెంట్ మళ్లీ ప్రారంభమయ్యే సమయంలో %=జదీ% అన్ని దిశలలో సమతూకం సాధించడం ఎంతో కీలకం కానుంది. కెప్టెన్ పాటిదార్ ఫిట్‌నెస్ నుంచి విదేశీ ఆటగాళ్ల లభ్యత వరకు, అనేక అంశాలు సీజన్ ముగింపు పై ప్రభావం చూపనున్నాయి. రజత్ పాటిదార్ తిరిగి జట్టులోకి వస్తే, అది కి మానసికంగా కూడా బలాన్నిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. అతని నాయకత్వం, మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ స్థిరత జట్టుకు ఎంతో అవసరం, ముఖ్యంగా ప్లేఆఫ్ దశకు చేరుకుంటున్న ఈ కీలక సమయంలో. పాటిదార్ గైర్హాజరీలో జట్టు విజయాలు సాధించినా, అతని సమర్థవంతమైన నిర్ణయాలు, మ్యాచ్ పరిస్థితులను బట్టి జట్టును నడిపించే సామర్థ్యం మిగతా ఆటగాళ్లపై మంచి ప్రభావాన్ని చూపుతుంది. ఆటలో అతని సహజమైన శాంత స్వభావం, స్థిరమైన బ్యాటింగ్ నైపుణ్యం %=జదీ%కి విజయం వైపు నడిపించే కీలక అంశాలుగా మారే అవకాశముంది.

## కింగ్ రిటైర్మెంట్ తరువాత టెస్ట్ ల్లో
# టీమిండియాకు అతడి అవసరముంది..







విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో, భారత జట్టు యొక్క ప్లేయింగ్‌లో అనేక మార్పులు అవసరం కావొచ్చు. కోహ్లీ సంవత్సరాలుగా భారత బ్యాటింగ్ క్రమంలో స్థిరంగా నిలిచిన నంబర్ 4 స్థానాన్ని భర్తీ చేయడం సులభం కాదు. ఈ కీలక స్థానానికి ఒక సమర్థులైన బ్యాట్స్‌మన్‌ను తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఇంగ్లాండ్ టూర్ కోసం అజింక్య రహానెను తిరిగి తీసుకోవాలా? అనే ప్రశ్న ఇప్పుడు అందరిలో వస్తోందిజ ఇది ఒక తాత్కాలిక నిర్ణయంగా భావిస్తే, అజింక్య రహానె సరైన ఎంపిక అవుతాడు. ఇటీవల ఇండియా రహానెను పక్కన పెట్టినప్పటికీ, కోహ్లీ, రోహిత్ శర్మ లేని సమయంలో రహానెను మళ్లీ పిలిపించాలనే ఆలోచన వాస్తవంగా ఉంది. 2025లో మంచి ఫామ్ చూపిస్తున్న రహానె, ముంబై తరఫున రెడ్ బాల్ క్రికెట్‌లో నిరంతరం ఆడుతున్నాడు. ఇంగ్లాండ్ పిచ్‌లు బ్యాటింగ్‌కు కష్టంగా మారలేదన్న దృష్టిలో, అతను పరిస్థితులకు తగినట్టుగా తగిన అనుభవంతో తేలికగా మ్యాచ్‌ను చక్కదిద్దగలడు. అతనికి ఇంగ్లాండ్‌లో టెస్ట్ ఆడిన అనుభవం ఉంది. 31 ఇన్నింగ్స్‌లలో 864 పరుగులు, సగటు 28.80 ఒక సెంచరీ, ఆరు అర్ధ శతకాలు ఉన్నాయి. అంతే కాదు విదేశాల్లో రహానే రికార్డు అద్భుతంగా ఉంది. ఫాస్ట్ బౌలింగ్ స్పిన్ అనే తేడా లేకుండా చక్కగా ఆడగలడు. ఒకనొక సమయంలో విరాట్ కోహ్లీ, పుజారా, రహానే టీమిండియాను టెస్టుల్లో మంచి స్థితిలో నిలిపారు. వారి బ్యాటింగ్ తోనే టీమిండియా టెస్టుల్లో సత్తా చాటింది.

తాజా కెప్టెన్‌కు తాత్కాలిక మద్దతుగా రహానె పాత్ర

రహానె కేవలం బ్యాట్స్‌మన్‌గానే కాకుండా, తన అనుభవంతో కొత్త కెప్టెన్‌కు తగిన సలహాలు ఇవ్వగలడు. అతను గతంలో విదేశీ టూర్‌లలో భారత జట్టుకు నాయకత్వం వహించాడు, భారత టెస్ట్ జట్టు డైనమిక్స్‌ను బాగా అర్థం చేసుకున్నవాడు. అతని శాంతమైన స్వభావం, నాయకత్వ నైపుణ్యం యంగ్ టీమ్‌కు అవసరం. ప్రస్తుతం ముంబై జట్టు కెప్టెన్‌గా కొనసాగుతున్న రహానె, యువ ఆటగాళ్లను నడిపించగలడని నమ్మకముంది. అంతే కాదు రహానే టీమ్ లో ఉండటంతో యువతరంతో కలిసి పోవడంతో పాటు వారికి అండగా నిలుస్తాడు. రహానేను ఎంచుకోవడం సెలెక్టర్లపై ఆధారపడి ఉంది. తాత్కాలికంగా స్థిరత కోసం అనుభవాన్ని తీసుకురావాలా? లేదా భవిష్యత్‌పై దృష్టి పెట్టాలా? రహానెను పిలిపించకపోయినా ఆశ్చర్యం కాదు. కానీ పిలవాలన్న ఆలోచన మాత్రం వారిని వేధించకమానదు. మొత్తంగా చెప్పాలంటే, కోహ్లీ లేని సమయంలో రహానె వంటి అనుభవజ్ఞుడి సాయం భారత జట్టుకు ఉపయోగపడే అవకాశముంది. కాని ఇప్పుడు బీసీసీఐ ముందు మరో ఆప్షన్ లేదు.

# 16 లేదా 17 నుంచి ఐపీఎల్!

న్యూఢిల్లీ: ప్రతీ వేసవిలో మెరుపు క్రికెట్ వినోదాన్ని పంచే ఐపీఎల్‌కు ఈసారి ఉద్రిక్త పరిస్థితుల సెగ తగిలింది. భారత్, పాక్‌ల మధ్య డ్రోన్ల యుద్ధంతో లీగ్‌ను వారంపాటు వాయిదా వేశారు. ఇపుడు తాజా కాల్పుల విరమణ నేపథ్యంలో పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్న బీసీసీఐ ఐపీఎల్ పునఃప్రారంభానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ వారాంతంలోనే ఆటను తిరిగి ప్రారంభించాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ నెల 16 లేదంటే 17 నుంచి ఐపీఎల్ మళ్లీ మొదలవనుంది. ఫైనల్ వేదికను కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు మార్చే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ మార్పునకు వర్ష సూచనే కారణమని తెలిసింది. ఆటగాళ్ల సంసిద్ధత, విదేశీ ఆటగాళ్లను వెంటనే రప్పించే ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలని రేపటికల్లా ఫ్రాంచైజీలన్నీ రెడీగా ఉండాలని బీసీసీఐ సూచించింది.

### అన్నీ డబుల్ హెడర్‌లేనా?

ఈ నెలాఖరుకల్లా ఐపీఎల్‌ను పూర్తిచేయాలని పట్టుదలతో ఉన్న లీగ్ పాలకమండలి మిగతా లీగ్ మ్యాచ్‌ల్ని డబుల్ హెడర్ (రోజూ రెండు మ్యాచ్‌ల చొప్పున)లుగా నిర్వహించే ప్రణాళికతో ఉంది.

### హైదరాబాద్‌లోనే ఆ రెండు ప్లే ఆఫ్స్



హైదరాబాద్ అభిమానులకు ఎలాంటి నిరాశలేకుండా ముందనుకున్న షెడ్యూల్ ప్రకారమే రెండు 'ప్లేఆఫ్స్' మ్యాచ్‌లు ఉప్పల్ స్టేడియంలోనే జరుగుతాయని ఐపీఎల్ వర్గాలు తెలిపాయి. తేదీలు మారినా... తొలి క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లోనే నిర్వహిస్తారు. అయితే రెండో క్వాలిఫయర్ సహా ఫైనల్ పోరుకు వేదికైన కోల్‌కతాలోనే వాతావరణ సమస్యలు ఎదురవుతాయని తెలిసింది. ఈ నేపథ్యంలో విజేతను తేల్చే మ్యాచ్‌కు వర్షం అడ్డులేకుండా ఉండేలా అహ్మదాబాద్‌ను ఫైనల్ వేదికగా ఖరారు చేసే అవకాశముంది. మొత్తానికి సోమవారం షెడ్యూల్‌పై కసరత్తు పూర్తి చేస్తారని ఐపీఎల్ వర్గాలు తెలిపాయి.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com